ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5 వరంగల్
శుక్రవారం 9 ఆగస్టు 2024

అడుగులు

ఆధునికీకరణ దిశగా

అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్తరూపు



హనుమకొండ, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలు కొత్త రూపును సంతరించుకుంటున్నాయి. ప్రస్తుతం సాదాసీదాగా నడుస్తున్న ఈ కేంద్రాలు.. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునీకరణ దిశగా అడుగులు వేయబోతున్నాయి. పూర్వ ప్రాథమిక (ప్రీ స్కూల్) స్థాయి నుంచే ఈ కేంద్రాల్లో చిన్నారులకు ఆంగ్ల మాధ్యమంలో బోధన చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. పిల్లల తల్లిదండ్రులు ఇప్పుడు ఎక్కువగా తమ పిల్లలను పూర్వ ప్రాథమిక స్థాయిలోనే ప్రైవేటు స్కూళ్లలో చేర్పించడానికి మక్కువ చూపుతున్నారు. మారుమూల తండాలు, గ్రామీణ ప్రాంతాల్లో కూలీ నాలీ చేసుకొని బతికే నిరుపేదలు వారి ఆర్థిక స్థోమత దృష్ట్యా ప్రీస్కూల్ స్థాయిలో తమ పిల్లలకు ఆంగ్లమాధ్యమం బోధించే ప్రైవేటు ప్రీస్కూళ్లలో చేర్పించలేని స్థితి. దీనిని దృష్టిలో పెట్టుకొని అంగన్వాడీ కేంద్రాలను ఆ స్థాయిలో తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ దిశగా పక్కా కార్యప్రణాళికను రూపొందించింది.

ప్రత్యేక శ్రద్ధ

అంగన్వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యపై మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తోంది. మూడేళ్ల నుంచి అయిదేళ్లలోపు చిన్నారులకు ఆంగ్ల మాధ్యమంలో బోధించేందుకు కార్యాచరణ రూపొందించింది. ఇందుకు అనుగుణంగా అంగన్‌వాడీ ఉపాధ్యాయులకు ఆంగ్ల మాధ్యమ బోధనపై శిక్షణ ఇస్తోంది. బాల్యదశ నుంచే చిన్నారుల ఎదుగుదలకు ఉపకరించేలా నూతన ఆంగ్ల పాఠ్యాంశాలను ప్రభుత్వం రూపొందించింది. అంగన్‌వాడీ టీచర్లు సులభంగా చదివి, అర్థం చేసుకొని, ఆచరించగలిగేలా ప్రియదర్శిని, పూర్తి ప్రాథమిక విద్యాదీపిక పుస్తకాలు అందచేసింది. జాతీయ విద్యావిధానం (ఎన్‌ఈపీ), జాతీయ పాఠ్యప్రణాళిక ప్రారంభ దశ (ఎన్‌సీఎఫ్) అధికారులు సంయుక్తంగా అంగన్‌వాడీ కేంద్రాలకు సరికొత్త విద్యాప్రణాళికను అందించారు.


ఆంగ్ల బోధన

అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ప్రాథమిక (ఫౌం డేషన్) దశలో బలమైన పునాది వేయటం ఎంతో కీలకం. అయితే అనేక మంది అంగన్‌వాడీ ఉపాధ్యాయులకు ఆంగ్లంపై సరైన పట్టు లేక ఇబ్బందులు పడుతున్నారు. అందుకే వీరందరూ ఆంగ్ల భాషపై పట్టు సాధించేందుకు ప్రభుత్వం నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. తొలుత హనుమకొండ, వరంగల్, జనగామ, మహబూబా బాబాద్ ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల నుంచి పదిమంది చొప్పున సూపర్‌వైజర్లను ఎంపిక చేసి హైదరాబాద్‌లో శిక్షణ ఇప్పించింది. శిక్షణ పొందిన రిసోర్స్ పర్సన్లు (సూపర్వైజర్లు) జిల్లాలో ప్రాజెక్టుల వారీగా అంగన్‌వాడీ ఉపాధ్యాయులను బృందాలుగా విభజించి మెళకువలు నేర్పుతారు. అరు జిల్లాల్లోని అంగన్‌వాడీ టీచర్లకు ఆంగ్లమాధ్యమం బోధనపై జూన్‌నెల నుంచి దశల వారీగా శిక్షణ కొనసాగుతోంది. టీ-శాట్ ద్వారా ఎల్ఈడీ టీవీలు, సెల్‌ఫోన్ల ద్వారా ఆంగ్ల బోధనపై అంగన్‌వాడీ ఉపాధ్యాయినులు పట్టు సాధించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. పదో తరగతి విద్యార్హత కలిగిన టీచర్లు సైతం సులభంగా బోధించేలా తీర్చిదిద్దుతోంది.

ప్రీస్కూల్స్‌గా..

రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాలను క్రమంగా పూర్వ ప్రాథమిక పాఠశాలలు (ప్రీస్కూల్స్)గా తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. జాతీయ విద్యావిధానం-2020కు అనుగుణంగా వీటిని అభివృద్ధి చేసేలా రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కసరత్తు చేస్తోంది. తొలి విడత కింద ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల ప్రాంగణాల్లో ఉన్నవాటిని ప్రీస్కూల్స్‌గా అప్‌గ్రేడ్ చేసే దిశగా చర్యలు వేగవంతం చేస్తోంది. ప్రభుత్వ పాఠశాలల సమీపంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల సమాచారాన్ని క్రోడీకరించిన రాష్ట్ర సంక్షేమ శాఖ ఈ మేరకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది. ఈ కేంద్రాల ఆధునీకరణకు అవసరమైన మౌలిక వసతులు, నిధులు, తదితర అంశాలతో ప్రతిపాదనలను ప్రాథమికంగా ఖరారు చేశారు. ఇంటర్ అర్హతతో త్వరలో కొత్తగా నియామకం అయ్యే టీచర్లను ఈ ప్రీస్కూళ్లలో భర్తీ చేయవచ్చునని తెలుస్తోంది.

- ప్రీస్కూల్‌గా మార్చే యోచనలో సర్కారు
- ఆంగ్ల మాధ్యమంలో బోధనకు కార్యప్రణాళిక
- టీచర్లకు శిక్షణ.. త్వరలో ఇంటర్ అర్హతతో నియామకం
- ఉమ్మడి జిల్లాలో 5,083 కేంద్రాలు, లక్షా 64వేల మంది విద్యార్థులు



ఇంటర్ అర్హతతో టీచర్ల భర్తీ

నెల రోజుల్లో ఇంటర్ అర్హతతో కొత్తగా అంగన్‌వాడీ టీచర్ల భర్తీ ప్రక్రియ మొదలు కాబోతున్నది. గతంలో అంగన్‌వాడీ టీచర్ పోస్టులకు పదో తరగతి ఉత్తీర్ణత కావాలని నిబంధన ఉండేది. తాజాగా అందిన మార్గదర్శకాల ప్రకారం విద్యార్హతను ఇంటర్మీడియట్‌కు పెంచుతున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణలో సాంకేతిక వినియోగం, ఆన్‌లైన్ రికార్డుల నమోదు, ఆండ్రాయిడ్ మొబైల్ యాప్‌ల ద్వారా రోజు వారీ కార్యక్రమాల నిర్వహణ వంటి అంశాల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. వయసు 18 నుంచి 35 ఏళ్ల లోపు ఉండాలి. మొత్తం ఖాళీల్లో అర్హులైన సహాయకులు ఉంటే ఉద్యోగోన్నతుల ద్వారా ఆయా ఖాళీలను భర్తీ చేస్తారు. మిగిలిన వాటిని నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయనున్నారు.

5,083 అంగన్‌వాడీ కేంద్రాలు

ఉమ్మడి వరంగల్ జిల్లాలో మొత్తం 20 ఐసీడీఎస్ ప్రాజెక్టులు ఉన్నాయి. 5,083 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వీటిల్లో 5,083 మంది అంగన్‌వాడీ టీచర్లు, 5,083 మంది ఆయాలు ఉన్నారు. 3 నుంచి 6 ఏళ్ల మధ్య వయసు చిన్నారులు 1,64,503 మంది ఉన్నారు. హనుమకొండ జిల్లాలో 3 ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో 788 మంది అంగన్‌వాడీ సెంటర్లు, అంతే మంది టీచర్లు, ఆయాలు ఉన్నారు. 31,230 మంది చిన్నారులు ఉన్నారు. వరంగల్ జిల్లాలో 3 ప్రాజెక్టుల పరిధిలో 919 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా, వీటిల్లో 919 మంది అంగన్‌వాడీ టీచర్లు, అంతేమంది ఆయాలు, 34,160 మంది చిన్నారులు ఉన్నారు. జనగామ జిల్లాలో 3 ప్రాజెక్టుల పరిధిలో 695 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా, వీటిల్లో 695 మంది అంగన్‌వాడీ టీచర్లు, అంతే సంఖ్యలో ఆయాలు ఉన్నారు. ఇక పిల్లలు 23,642 మంది చదువు నేర్చుకుంటున్నారు. మహబూబాబాద్ జిల్లాలోని 5 ప్రాజెక్టుల కింద 1,437 అంగన్‌వాడీ సెంటర్లు ఉండగా, వీటిల్లో అంతేసంఖ్యలో టీచర్లు, ఆయాలు ఉన్నారు. చిన్నారులు 37,237 మంది ఉన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 2 అంగన్‌వాడీ ప్రాజెక్టుల పరిధిలో 604 సెంటర్లు, అంతే సంఖ్యలో టీచర్లు, ఆయాలు, 20,394 మంది పిల్లలు ఉన్నారు. ములుగు జిల్లాలోని 4 ప్రాజెక్టుల కింద ఉన్న 640 అంగన్‌వాడీ సెంటర్లలో అంతే సంఖ్యలో టీచర్లు, ఆయాలు, 17,930 మంది పిల్లలు ఉన్నారు.



గీసుగొండలో మొక్క నాటి నీరుపోస్తున్న హరిత

పరిసరాల పరిశుభ్రత సామాజిక బాధ్యత

రాష్ట్ర ప్రత్యేక అధికారి ముండ్రాతి హరిత

గీసుగొండ, ఆగస్టు 8:గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని గ్రామాల్లో పారిశుధ్య పనులను నిరంతరంగా చేపట్టాలని స్వచ్ఛదనం- పచ్చదనం రాష్ట్ర ప్రత్యేక అధికారి ముండ్రాతి హరిత అన్నారు. గురువారం మండలంలోని గీసుగొండ, మచ్చాపూర్ గ్రామాలను ఆమె కలెక్టర్ సత్యశారదతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా గీసుగొండ మహిళా సంఘాలు, గ్రామస్థులతో ర్యాలీ నిర్వహించి పాఠశాల ఆవరణలో ఆమె మొక్కలను నాటారు. అనంతరం మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల నివారణకు చేపడుతున్న చర్యలు ఏమిటని అధికారులను అడిగారు. పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. సామాజిక బాధ్యతతో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. వైద్యాధికారులు గ్రామాల్లో ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టాలని ఆమె సూచించారు. డ్రైన్స్‌ను ఎప్పటికప్పుడు శుభ్రం చేసి దోమలు, ఈగలు లేకుండా ప్రబలకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ సత్యశారద, జెడ్పీ సీఈవో రాంరెడ్డి, డీఆర్‌డీవో పీడీ కౌసల్యాదేవి, డీఎంహెచ్‌వో వెంకటరమణ, మండల ప్రత్యేక అధికారి సురేష్, తహసీల్దార్ రియాజుద్దీన్, ఎంపీడీవో కమలాకర్, ఎంపీవో ప్రభాకర్, హెచ్‌ఎం పట్టాభి, కార్యదర్శులు సునీత, యాదమ్మ, నరేష్ పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న గంట రవికుమార్

హర్ ఘర్ తిరంగాలో పాల్గొనాలి

బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్

మిల్స్‌కాలనీ, ఆగస్టు 8: భారతీయ జనతా పార్టీకి చెందిన ప్రతీ కార్యకర్త హర్ ఘర్ తిరంగాల్లో ప్రజలు పాల్గొనేలా కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గంటరవికుమార్ పిలుపునిచ్చారు. గురువారం ధర్మారంలోని జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో గంట మాట్లాడుతూ... ఆగస్టు 10, 11 తేదీల్లో స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలు, స్మారక చిహ్నాల చుట్టూ పరిశుభ్రం చేసి పుష్పగుచ్ఛాలు ఉంచి పుష్పాంజలి ఘటించాలన్నారు. 11, 13న అన్ని చోట్ల యువమోర్చా ఆధ్వర్యంలో తిరంగ యాత్ర నిర్వహించాలని, 12న జిల్లా కేంద్రంలో మహిళా మోర్చా ఆధ్వర్యంలో స్కూటీ ర్యాలీ, 13 నుంచి 15 వరకు జిల్లాలోని ప్రతీ ఇంటిని సందర్శించి హర్ ఘర్ తిరంగాలో మమేకం చేయాలన్నారు. 13న తిరంగా ఉత్సవం, 14న విభజన గాయాల స్మారక దినం, 15న జెండా వందన కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, డాక్టర్ కాళీ ప్రసాదరావు, ప్రధాన కార్యదర్శులు బాకం హరిశంకర్, రేసు శ్రీనివాస్, జిల్లా నాయకులు రాణా ప్రతాప్‌రెడ్డి, పుల్లారావు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.



నేడు నాగుల పంచమి

వరంగల్ కల్చరల్, ఆగస్టు 8: శ్రావణ శుద్ధ పంచమి సందర్భంగా శుక్రవారం ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరుగనున్నాయి. ఊకల్‌లోని నాగసుబ్రమణ్యేశ్వర ఆలయం, ఉర్సు నాగమయ్య దేవాలయం, ఎల్లంబజార్‌లోని శ్రీనాగేంద్ర స్వామి దేవాలయం, బట్టల బజార్‌లోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో నాగయ్య ఆలయం, ఓసిటీలోని ఆంజనేయ స్వామి ఆలయంలో నాగేంద్రస్వామి, కాశిబుగ్గలోని శివాలయంలో నాగేంద్రస్వామి ఆలయాల్లో భక్తులు పాలు పోసేందుకు తగిన ఏర్పాట్లు చేశారు. నాగులపంచమి వేళ ఉపవాస దీక్షలను నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఆలయాల్లో భక్తుల దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

న్యాయవాదులను కొట్టిన పోలీసులను శిక్షించాలి

- విధులు బహిష్కరించి జిల్లా కోర్టు గేటు ఎదుట న్యాయవాదుల నిరసన



జిల్లా కోర్టు గేటు ఎదుట ధర్నా చేస్తున్న న్యాయవాదులు

వరంగల్ లీగల్, ఆగస్టు 8: జనగామ జిల్లా కేంద్రంలోని పోలీసుస్టేషన్‌కు వెళ్లిన న్యాయవాద దంపతులపై దుర్భాషలాడి దాడి చేసిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలని హనుమకొండ, వరంగల్ జిల్లాల న్యాయవాదులు డిమాండ్ చేశారు. గురువారం సంఘటనకు బాధ్యులైన సీఐ, ఎస్సైలతో పాటు ఇతర పోలీసు సిబ్బందిపై చట్టరీత్యా చర్య తీసుకోవాలని జిల్లా కోర్టు గేటు ఎదుట న్యాయవాదులు ధర్నా నిర్వహించారు. వృద్ధ మహిళ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేయడం లేదని అడగడానికి పోలీసుస్టేషన్‌కు వెళ్లడంతో పోలీసులు అకారణంగా న్యాయవాద దంపతులపై దాడి చేయడం హేయమైన చర్య అని న్యాయవాదులు పేర్కొన్నారు. బాధ్యులైన పోలీసులను వెంటనే విధుల నుంచి తొలగించాలని, లేకుంటే నిరసన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని న్యాయవాదులు హెచ్చరించారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులపై పోలీసులు అకారణంగా దాడులకు పాల్పడుతున్నారని, హైకోర్టు ఉత్తర్వులను సైతం ఖాతరు చేయడం లేదని వారు తెలిపారు. న్యాయవాదులకు రక్షణగా రక్షణ చట్టాన్ని తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అనంతరం కోర్టు నుంచి న్యాయవాదులు పెద్ద సంఖ్యలో ర్యాలీగా బయలుదేరి అమరవీరుల స్థూపం చేరుకొని తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ జిల్లాల అధ్యక్షులు టి.జీవన్‌గౌడ్, ఎం. రమేష్‌బాబు, ప్రధాన కార్యదర్శులు ముదుసర్ అహ్మద్, ఇతర కార్యవర్గ సభ్యులు రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు దుస్స జనార్దన్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు ఆండాళ్, శ్రీలత, కవిత తదితర మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

జనగామ సీఐ, ఎస్ఐపై బదిలీ వేటు

న్యాయవాదులపై దురుసుగా ప్రవర్తించినందుకు చర్య

వరంగల్ క్రైం, ఆగస్టు 8: ఒక కేసు విషయంలో జనగామ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లిన ఇద్దరు న్యాయవాదులపై దురుసుగా ప్రవర్తించిన సీఐ, ఎస్ఐలపై బదిలీ వేటు పడింది. రెండు రోజుల కిందట జరిగిన సంఘటనపై న్యాయవాదులు వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్‌కు ఫిర్యాదు చేశారు. రెండు రోజుల పాటు న్యాయవాదులు నిరసనకు పిలుపిచ్చారు. డీసీపీ ఆదేశాల మేరకు ఏసీపీ భీంశర్మ విచారణ చేపట్టారు. ఆయన నివేదిక ఆధారంగా గురువారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బదిలీ వేటు వేశారు. సీఐ ఎల్.రఘుపతిరెడ్డి, ఎస్ఐ పి.తిరుపతిలను పోలీస్ హెడ్ క్వార్టర్స్‌కు, కానిస్టేబుల్ కరుణాకర్‌ను ఏఆర్‌కు అటాచ్ చేస్తూ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు. సీసీఎస్ సీఐ దామోదర్‌రెడ్డిని జనగామకు బదిలీ చేశారు.



నయీంనగర్ బ్రిడ్జి పనులను పరిశీలిస్తున్న కమిషనర్

గడువులోగా బ్రిడ్జి పనులు పూర్తి చేయండి

బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్ కార్పొరేషన్, ఆగస్టు 8: నిర్దేశిత గడువులోగా నయీంనగర్ బ్రిడ్జి పనులు పూర్తి చేయాలని వరంగల్ బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులకు సూచించారు. గురువారం నయీంనగర్‌లో జరుగుతున్న బ్రిడ్జి నిర్మాణ పనులను అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. సెప్టెంబర్ 9న బ్రిడ్జి ప్రారంభం కానుందని, అధికారులు త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈనెల 20 వరకు అన్ని పనులు పూర్తి చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. ఇరిగేషన్ అధికారులు బ్రిడ్జి సైడ్ వాల్ పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. అవుట్‌లైన్ పైపులు బ్రిడ్జి నిర్మాణం కింద అనుసంధానం చేయాలని సూచించారు. ఇంకా త్వరగా డివైడర్‌లను ఏర్పాటు చేసి సుందరీకరించాలన్నారు. నాలాకు చెందిన ఆక్రమణలను సిటీ ప్లానర్ శైలజను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ఈఈ రాజయ్య, సిటీ ప్లానర్ శైలజ, ఎస్‌హెచ్ విభాగం ఈఈ మనోహర్, డీఈ శ్యాంమోహన్‌రెడ్డి, ఏఈలు హరి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

కోటను ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతా

- దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజరామయ్య



మధ్యకోటలోని దేవాలయాన్ని పరిశీలిస్తున్న ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజరామయ్య

ఖిలావరంగల్, ఆగస్టు 8: చారిత్రక, పర్యాటక ప్రాంతమైన ఖిలావరంగల్ కోటను ఆధ్యాత్మిక ప్రాంతంగా తీర్చిదిద్దుతానని దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరి శైలజరామయ్యంగార్ అన్నారు. గురువారం ఖిలావరంగల్ మధ్యకోటలోని శిల్పాల ఆవరణ, రాతికోట, మట్టికోట, ఏకశిలగుట్ట తదితర పరిసరాలలో ఉన్న దేవాలయాలను కేంద్ర, రాష్ట్రశాఖాధికారులతో కలిసి ఆమె పరిశీలించారు. నాలుగు రోజుల కిందట మంత్రి కొండా సురేఖ ఖిలావరంగల్‌లో పర్యటించారు. మంత్రి ఆదేశాల మేరకు కోటను సందర్శించి మాట్లాడుతూ.. ఖిలావరంగల్ మట్టికోట, రాతికోట సమీపంలో సుమారు 20 దేవాలయాలున్నాయన్నారు. వాటిలో సంబంధిత దేవతావిగ్రహాలను ఏర్పాటు చేసి పర్యాటకులకు ప్రశాంతత, ఆహ్లాద వాతారణం కల్పించాలన్నారు. దేశవిదేశాల నుంచి వచ్చే పర్యాటకులకు ఆధ్యాత్మికతను తెలియజేసేలా ఆయా విగ్రహాలను రూపొందిస్తామన్నారు. ఈ విషయమై కేంద్ర, రాష్ట్ర పురావస్తు, దేవాదాయశాఖాధికారులతో చర్చిస్తానన్నారు. అనంతరం మధ్యకోటలోని శ్రీ స్వయంభూశంభులింగేశ్వర స్వామి దేవాలయంలో ఆమె పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సత్యశారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కేంద్ర పురావస్తుశాఖ జిల్లా అధికారి మడిపెల్లి మల్లేశం, రాష్ట్ర దేవాదాయశాఖ అధికారి మల్లూనాయక్, కుడా పీవో అజిత్‌రెడ్డి, డీఈ భీంరావు, వరంగల్, ఖిలావరంగల్ తహసీల్దార్‌లు ఇక్బాల్, బండి నాగేశ్వర్‌రావు, కార్పొరేటర్లు సువర్ణసురేష్, బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్, గౌడ్ రవియాదవ్, కాంగ్రెస్ నాయకులు, వివిధ ప్రభుత్వ సంస్థ అధికారులు పాల్గొన్నారు.

భద్రకాళి సన్నిధిలో...

వరంగల్ కల్చరల్: రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరి శైలజ రామయ్యర్, దేవాదాయ కమిషనర్ ఎం.హన్మంతరావు, కలెక్టర్ సత్యశారదా దేవిలు భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. గురువారం ఆలయానికి చేరుకున్న అధికారులకు ఈవో శేష భారతి, ప్రధానార్చకుడు భద్రకాళి శేషు పూర్ణకుంభం స్వాగతం పలికారు. గోశాలలో గోవులకు గ్రాసాన్ని అందించారు. వనమహోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. తదుపరి మాడ వీధుల నిర్మాణపు పనులను త్వరగా చేపట్టాలని, పనులు ఆగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం భద్రకాళి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు మహదాశీర్వచనం, శేషవస్త్రాలను అందించారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ స్తపతి వల్లీనాయగం, డీఎఫ్‌వో కిషన్ జాదవ్, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, ఎండోమెంట్ ఈఈ దుర్గాప్రసాద్, ఉప కమిషనర్ శ్రీకాంతారావు, డీఈఈ రమేష్, సహాయ కమిషనర్ రాయల సునిత, కుడా పీవో అజిత్‌రెడ్డి, ఈఈ భీంరావు, ఇంటాక్ట్ కన్వీనర్ పాండురంగారావు, గౌరీశంకర్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

పీఆర్‌సీ పింఛన్ వర్తింపజేయాలని వినతి..

హనుమకొండ కల్చరల్: దేవాదాయశాఖలో పని చేస్తున్న అర్చక ఉద్యోగులకు రిటైర్‌మెంట్ అనంతరం పీఆర్‌సీ ప్రకారం పింఛన్ సౌకర్యం కల్పించాలని తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు గంగు ఉపేంద్ర శర్మతో పాటు ఇతర నాయకులు విజ్ఞప్తి చేశారు. వరంగల్ పర్యటనకు విచ్చేసిన దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజారామన్, దేవాదాయ కమిషనర్ హన్మంతరావులను హరిత హోటల్‌లో కలిసి వినతిపత్రం సమర్పించారు. అర్చక ఉద్యోగులకు ఉద్యోగ విరమణ అనంతరం గ్రాట్యుటీ రూ.10లక్షల వరకు అందజేయాలని అర్చక వెల్ఫేర్ బోర్డులో రూ. 200 కోట్ల మిగులు బడ్జెట్‌గా ఉన్నాయని, దానిని అర్చక సంక్షేమం కోసం వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దేవాదాయశాఖ ఉన్నతాధికారులను కలిసిన వారిలో జిల్లా దేవాదాయశాఖ ఏసీ రామల సునీత, మేడారం ఈవో రాజేందర్, అర్చక సమాఖ్య కార్యదర్శి తనుగుల రత్నాకర్ తదితరులు ఉన్నారు.



సమావేశంలో పాల్గొన్న వీసీ వాకాటి కరుణ, పాలకమండలి సభ్యులు

పీహెచ్‌డీ అడ్మిషన్లకు పచ్చజెండా

- కేయూ పాలక మండలి కీలక నిర్ణయం
- హైదరాబాద్‌లో ఇన్‌చార్జ్ వీసీ కరుణ ఆధ్వర్యంలో సమావేశం
- తప్పుడు సమాచారమిచ్చిన డీన్లు, హెచ్‌వోడీలపై మండిపాటు
- పకడ్బందీగా వర్సిటీ ప్రహరీ నిర్మాణం
- వీసీ సెర్చ్ కమిటీ మెంబర్‌కు ఈసీ సిఫార్సు

వివరాలు 7

బహిరంగ ప్రకటన
... Ms. Shriram Finance Pvt. Ltd. Hanmakonda Branch ...
సం/- పిన్నింటి అశోక్, అడ్వకేట్
3-7-852/1, వాలిరాలపల్లి, కరీంనగర్.
సెల్ : 9849331558

FACULTY
10th CLASS వరకు SCHOOL SYLLABUS
చెప్పిన అనుభవం ఉన్న ఫ్యాకల్టీలు కావలెను..
SUBJECTS: (TM/EM)
ENGLISH, MATHS, PHYSICAL SCIENCE, BIO - SCI, SOCIAL STUDIES, TELUGU.
➤ 6 AM TO 10 PM లో మీకు వీలున్న సమయం
➤ PART TIME ONLY
SALARY: 30K to 50K+
CONTACT: 7659099000, ADALATH, HNK.

Economy Classified Display
COLOUR CLASSIFIED DISPLAY
ఆంధ్రజ్యోతి లో ప్రకటన ఇవ్వండి - అధిక ప్రచారం పొందండి
బ్లాక్ & వైట్ స్క్వేర్ సెం.మీ. Rs.170/-
ప్రతి మంగళవారం & శుక్రవారం మాత్రమే కలర్ స్క్వేర్ సెం.మీ. Rs. 220/-
సింగిల్ మరియు డబుల్ కాలమ్స్ మాత్రమే...
వివరాలకు సంప్రదించగలరు
హన్మకొండ : 9985411677, 9985411676,
వరంగల్ : 9985406150, 9985408173
జనగామ : 9866431354, మహబూబాబాద్ : 9985418040
తొర్రూరు : 9985408003 జయశంకర్ : 9985401232

వైద్య, ఆరోగ్యశాఖలో అయోమయం

- ఏ జిల్లాకు ఎవరు డీఎంహెచ్‌వోనో తెలియని వైనం
- వరంగల్ జిల్లాలో ఒకే పోస్టులో ఇద్దరు ఉద్యోగులు


వరంగల్ మెడికల్, జూలై 8: ఉమ్మడి వరంగల్ వైద్య, ఆరోగ్య శాఖలో ఇటీవల జరిగిన బదిలీలు గందరగోళానికి దారితీస్తున్నాయి. వైద్యాధికారులు బదిలీ అయిన స్థానాలకు వెళ్లకుండా పాత స్థానంలోనే ఉండడం విస్మయానికి గురిచేస్తోంది. రాష్ట్ర వైద్య సంచాలకుల కార్యాలయం ఆధ్వర్యంలో జరిగిన బదిలీలు, పోస్టింగులపై పలువురు వైద్య సిబ్బంది ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే బదిలీలపై నిషేధం విధించినప్పటికీ పాత తేదీలపై ఉత్తర్వులు వెలువడుతూనే ఉన్నాయి.

డీఎంహెచ్‌వో ఎవరు?

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు జిల్లాల్లో అసలు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి ఎవరనేది అయోమయంగా ఉంది. ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో హనుమకొండ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిగా పని చేసిన డాక్టర్ బి.సాంబశివరావు వరంగల్ జిల్లాకు బదిలీ అయ్యారు. ఇంతవరకు మూమెంట్ ఆర్డర్ రాకపోవడంతో ఆయన హనుమకొండలోనే పనిచేస్తున్నారు. ఇక హనుమకొండకు రావాల్సిన ములుగు డీఎంహెచ్‌వో డాక్టర్ అప్పయ్య మూమెంట్ ఆర్డర్ రావడం లేదని ఇంకా ములుగులోనే కొనసాగుతున్నారు. ఇక కరీంనగర్‌కు వెళ్లాల్సి ఉన్న డాక్టర్ వెంకటరమణ ఇదే సాకుతో వరంగల్‌లోనే కొనసాగుతున్నారు.

ఒకే పోస్టులో ఇద్దరు

గత నెల 27న సంగెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్న సదానందంను బదిలీ చేసి ఆయనస్థానంలో హనుమకొండ జిల్లాకు చెందిన ఎం.హనుమానాయక్‌కు పోస్టింగ్ ఇచ్చారు. బదిలీ చేశారు. ఈ ఉత్తర్వులను రాష్ట్ర ప్రజారోగ్య సంచాలకులు విడుదల చేశారు. ఈ మేరకు హనుమనాయక్‌ను సంగెం పీహెచ్‌సీ వైద్యాధికారి విధుల్లో చేర్చుకున్నారు. అయితే ఏం జరిగిందో ఏమో కానీ.. ఈ నెల 8న మరో లేఖ విడుదలైంది. బదిలీ అయిన సదానందంను మళ్లీ అదేస్థానానికి పోస్టింగ్ ఇస్తూ గత నెల 31వ తేదీన ఉత్తర్వులు విడుదల చేసినట్లు అందులో ఉంది. కాగా, ఇంత హైటెక్ సమాజంలో హైదరాబాద్ నుంచి వరంగల్‌కు లేఖ వచ్చేందుకు 8 రోజులు పడుతుందా..? అని ఉద్యోగులు ముక్కున వేలేసుకుంటున్నారు. ఒకే పోస్టులో ఇద్దరు ఉద్యోగులను నియమించడం వైద్య, ఆరోగ్యశాఖకే చెల్లుతుందని విమర్శిస్తున్నారు. కాగా, డైరెక్టర్ ఆఫ్ హెల్త్ కార్యాలయం అధికారుల తీరు వల్లనే ఈ పరిస్థితి నెలకొందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వైద్య, ఆరోగ్యశాఖలో జరిగిన బదిలీలపై జ్యుడీషియల్ విచారణ కొనసాగిస్తే అసలు విషయాలు వెలుగులోకి వస్తాయని ఉద్యోగులు అంటున్నారు.

నేడే బ్రహ్మాండమైన విడుదల
ALL TIME CLASSIC MOVIE


సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
7.30,11.00,6.00,9.30
శాంతి 70 - నారాయణగూడ 7.30,11.00,2.15,6.00,9.30
దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 7.30am
సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 8.00,6.00,9.15
సంధ్య 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 8.00am
తారకరామ 70 - కాచిగూడ 8.00,11.15,2.30,6.00,9.30
GLOBAL CINEMAS RELEASE

నేడే బ్రహ్మాండమైన విడుదల

లక్ష్మీకళ సినిప్లెక్స్ - మూసాపేట్ 11.30am
SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

నేడే బ్రహ్మాండమైన విడుదల


ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 4.40pm
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.20pm
ఏషియన్ సినీ ప్లానెట్ - కొంపల్లి 4.45pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.35pm
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 4.35pm
లక్ష్మీకళ సినిప్లెక్స్ - మూసాపేట్ 6.10pm
జిపిఆర్ - కూకట్‌పల్లి 10.45,4.25
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 10.00,11.00
మూవీమ్యాక్స్ - మాలాని 4.00pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 1.10pm
PARAMJYOTHI FILMS 9848028739

నేడే బ్రహ్మాండమైన విడుదల


సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 2.15pm
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.40am
PVR గలేరియా - పంజాగుట్ట 11.05am
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.30am
ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.30pm
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 4.20pm
లక్ష్మీకళ సినిప్లెక్స్ - మూసాపేట్ 2.40pm
RAJENDRA FILMS 9848162553

నేడే బ్రహ్మాండమైన విడుదల


ఆరాధన 70ఎంఎం ఎ/సి - తార్నాక 11.00,6.00
SHIVA SAI FILMS THRO NTR CINEMAS 9030161717

నేడే బ్రహ్మాండమైన విడుదల

PVR పంజాగుట్ట 10.15am
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.55am
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.40am
PVR పివిఆర్ 11.05am
11.10am
PVR ఎస్2 - వరంగల్ 4.40pm
SRI LAKSHMI PICTURES RELEASE 9885291789

నేడే బ్రహ్మాండమైన విడుదల


ఆరాధన 70ఎంఎం - తార్నాక 2.00,9.00
లక్ష్మీకళ సినిప్లెక్స్ - మూసాపేట్ 11.30am

నేడే బ్రహ్మాండమైన విడుదల


దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ (ఆదివారం నుండి)
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00
RUSHIKESHWAR FILM DISTRIBUTORS 9849076540

నేడే బ్రహ్మాండమైన విడుదల


PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.00am
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 11.05am
ONE MEDIA THRO GANESH BHARI 9296509333

నేడే బ్రహ్మాండమైన విడుదల


సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00am
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ | అంజలి 70 - సికింద్రాబాద్ | వెంకటరమణ - కాచిగూడ | రామకృష్ణ 70 ఎ/సి - అబిడ్స్ | స్వప్న 35 ఎ/సి - కాటేదాన్
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

నేడే బ్రహ్మాండమైన విడుదల


సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
MYTHRI MOVIE DISTRIBUTORS LLP



విద్యార్థులను సత్కరిస్తున్న లయన్ క్లబ్ ప్రతినిధులు

వ్యక్తిత్వ నిర్మాణానికి 'లయన్ క్వెస్ట్' దోహదం

వరంగల్ ఎడ్యుకేషన్, ఆగస్టు 8: విద్యార్థుల్లో వ్యక్తిత్వ నిర్మాణానికి లయన్‌క్వెస్ట్ శిక్షణ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ లయన్ హనుమాండ్ల రాజిరెడ్డి అన్నారు. గురువారం ఉర్సుగుట్ట వద్ద ఉన్న ఎంజేపీ రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రిన్సిపాల్ జనగామ అంజిరెడ్డి ఆధ్వర్యంలో లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320ఎఫ్ సారథ్యంలో ఉపాధ్యాయులకు లయన్ క్వెస్ట్ రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాజిరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు సక్రమ మార్గంలో నడిచేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందన్నారు. అనేక జనాభా ఉన్న మన దేశంలో లయన్స్ క్వెస్ట్ శిక్షణ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. గౌరవ అతిథి, క్వెస్ట్ ప్రోగ్రామ్ ప్రాజెక్టు మేనేజర్ లయన్ శివప్రసాద్ మాట్లాడుతూ... శిక్షణ కార్యక్రమానికి హాజరైన ఎంజేపీ ఉపాధ్యాయులు ఇక్కడ నేర్చుకున్న ప్రతీ విషయాన్ని విద్యార్థుల్లో మానవతా విలువలతో కూడిన వ్యక్తిత్వ నిర్మాణానికి దోహదపడేలా వారికి నేర్పించాలన్నారు. ఎంజేపీ ఆర్‌సీవో మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల పిల్లలు చదువుతున్న ఈపాఠశాలల్లో వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి ఇలాంటి క్వెస్ట్ కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులను ఆయన అభినందించారు. అనంతరం గత ఏడాది ఎంజేపీ కళాశాలల్లో ర్యాంకులు సాధించిన 14 మంది విద్యార్థులను అతిథుల చేతుల మీదుగా సన్మానం చేశారు. శిక్షణ కార్యక్రమానికి శిక్షకురాలుగా కొండపల్లి రేణుక వ్యవహరించగా కార్యక్రమంలో జిల్లా లయన్స్ క్లబ్ గవర్నర్ కందుకూరు వెంకట్‌రెడ్డి, ఫస్ట్ డిప్యూటీ గవర్నర్ లయన్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య, ప్రోగ్రాం అసిస్టెంట్ కోఆర్డినేటర్ లయన్ పరికిపండ్ల వేణు, లయన్ డాక్టర్ రాజలక్ష్మి, లయన్ మార్గం ప్రభాకర్, లయన్ రవీందర్‌రెడ్డితో పాటు 37 పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హిస్టరీలో వసంతకు డాక్టరేట్



కేయూ క్యాంపస్, ఆగస్టు 8: కాకతీయ విశ్వవిద్యాలయం హిస్టరీ విభాగం పరిశోధకురాలు ఇటికాల వసంత డాక్టరేట్ సాధించారు. ఈ మేరకు గురువారం కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ శ్రీరామోజు నరసింహచారి వసంతకు డాక్టరేట్ ప్రకటించినట్లు తెలిపారు. 'తెలుగు ప్రాంతంలో మాతంగి సంస్కృతి- ఒక పరిశీలన' అనే అంశంపై కేయూ సోషల్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ తాళ్ళపల్లి మనోహర్ పర్యవేక్షణలో వసంత పరిశోధన పూర్తి చేశారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామానికి చెందిన వసంత అనేక అంతర్జాతీయ, జాతీయ సదస్సులలో పరిశోధన పత్రాలు సమర్పించారు. డాక్టరేట్ సాధించిన వసంతను పలువురు అభినందించారు.













అడవిబిడ్డల అరిగోస

● అభివృద్ధికి ఆమడ దూరంలో ఆదివాసీ గ్రామాలు ● నేడు అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం

ఏటూరునాగారం రూరల్, ఆగస్టు 8: అడవులే ఆదెరువుగా.. పాశ్చాత్య సంస్కృతి, జీవన విధానానికి దాసోహం కాని కట్టుబాట్లతో.. ప్రకృతినే దేవతలుగా కొలుస్తూ.. శ్రమైక జీవనమే తమ తరగని సౌందర్యమని నిరూపిస్తూ.. ఆత్మగౌరవమే తరగని ఆస్తిగా జీవిస్తున్నారు అడవిబిడ్డలు. ప్రపంచ పోకడల్లో ఎన్ని పెనుమార్పులు వచ్చినా తమ సంస్కృతీ, సంప్రదాయాలు చెక్కు చెదరవని, వనదేవతలు సమ్మక్క-సారలమ్మ పోరాట స్ఫూర్తి, యోధుడు కొమురంభీం తెగువను చాటుతూ తమ అస్తిత్వాన్ని, మనుగడును చెక్కు చెదరనివ్వడం లేదు ఆదివాసీలు. రాజ్యాంగం కల్పించిన ప్రత్యేకమైన చట్టాలు, హక్కుల సాధనకు ప్రభుత్వాలు, పాలకులతో అలుపెరగని పోరును నేటికీ కొనసాగిస్తూనే.. ప్రభుత్వాలు మారుతున్నా.. పాలకులు మారుతున్నా.. తమ తలరాతలు మారడం లేదంటూ జల్.. జంగల్.. జమీన్ నినాదాన్ని ముందుకు తీసుకుపోతూ న్యాయమైన డిమాండ్ల సాధనకు నడుం బిగిస్తున్నారు. పూర్తిస్థాయిలో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు తమకు అందకపోతుండటంతో వారు నేటికీ అభివృద్ధిలో వెనుకబడే ఉన్నారు. శుక్రవారం అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివాసీల బతుకుచిత్రంపై ప్రత్యేక కథనం.

హక్కులు, చట్టాల అమలుకు నిరంతరం పోరాటమే..

మన రాజ్యాంగం ఆదివాసులకు ప్రత్యేకమైన, పటిష్టమైన హక్కులు, చట్టాలను కల్పించినా అవి సక్రమంగా అమలుకు నోచుకోవడం లేదు. షెడ్యూల్ ప్రాంతాల్లో ఆదివాసులకు 1/70 చట్టం రక్షణ కవచమే అయినా ఆ చట్టం అమలు ఆశాజనంగా లేదంటూ ఆదివాసులు ఆవేదన చెందుతున్నారు. 1959లో భారత ప్రభుత్వం షెడ్యూల్ ప్రాంతాల్లోని గిరిజనుల భూములు, ఆస్తులను గిరిజనేతరులు కొనకూడదని చట్టాన్ని తీసుకువచ్చి దీన్ని 1963నుంచి అమలు చేసింది. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసుల భూములను గిరిజనేతరులు కొనడానికి, అమ్మడానికి వీలు లేదని స్పష్టం చేసింది. షెడ్యూల్డ్ ప్రాంతాల్లో పెసా చట్టానికి పూర్తి అధికారులున్నాయి. 5, 6వ షెడ్యూల్‌లో పెసా గ్రామ సభ ద్వారానే ప్రభుత్వ పథకాల అమలు జరగాలి. గ్రామసభ తీర్మానం లేనిదే ఎలాంటి పనులు చేయడానికి వీలు లేదు. కానీ ఆ పెసా చట్టానికి తూట్లు పొడుస్తున్నాయని, పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని ఆదివాసీ సంఘాలు తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. ఈ చట్టం సరిగా అమలు జరిగితే ఆదివాసీగూడేలు అభివృద్ధిపథంలోకి వెళ్లడమే కాకుండా ఆదివాసీ సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని ఆదివాసీ సంఘాల నేతలు పేర్కొంటున్నారు. 5వ, 6వ షెడ్యూల్ ప్రాంతాల్లో ఆదివాసులకు భారత రాజ్యాంగం స్వేచ్ఛగా జీవించే అధికారాలు ఇచ్చినా ఆ పరిస్థితులు ఏజెన్సీలో లేకుండా పోయాయి.

గిరిపల్లెలకు ఐటీడీఏ అండ.. సత్ఫలితాలిస్తోందా?

ఆదివాసీ పల్లెలకు ఐటీడీఏ అండగా నిలుస్తోంది. అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్న ఏజెన్సీ ప్రాంతాల్లో ఐటీడీఏల ఏర్పాటుతో ఆదివాసీల పల్లెలకు జీవం పోసినట్లయింది. కానీ అనుకున్నంతా లక్ష్యాలకు ఆమడదూరంలోనే ఉందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఐటీడీఏ ఏర్పడి దశాబ్దాలు గడుస్తున్న అనుకున్నంతా లక్ష్యాలను చేరుకోవడం లేదు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా సుమారుగా 5.30లక్షల మంది ఆదివాసీలు ఉన్నారు. 1986లో ఏటూరునాగారంలో ఐటీడీఏను నెలకొల్పారు. ఐటీడీఏ పరిధిలో మొత్తం 13ఏజెన్సీ మండలాలకు విస్తరించి ఉంది. ఐటీడీఏ పరిధిలోని గిరిజనులకు ఐటీడీఏ పెద్ద దిక్కుగా ఉంటుంది. కానీ ఐటీడీఏ ఏర్పడి దశాబ్దాలు గడుస్తున్నా అనుకున్న లక్ష్యాలను మాత్రం చేరువకాలేదు. గిరిజనులకు విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, సంక్షేమం తదితర శాఖలు మెరుగైన ఫలితాలు సాధించలేకపోతున్నాయి. గిరిజనులకు ఇప్పటికీ రోడ్ల సౌకర్యం లేని గ్రామాల్లో ఎన్నో ఉన్నాయి.

జీవన విధానం, పండుగలు అంతా వైవిధ్యమే

ఆదివాసీల జీవనవిధానం, పండుగలు వైవిధ్యంగా ఉంటాయి. రాష్ట్రంలో మొత్తం తొమ్మిది ఆదివాసీ తెగలున్నాయి. అంధ్, భిల్, చెంచుతో చెంచువారు, గోండ్ (నాయక్‌పోడ్, రాజ్ గోండ్, కొండరెడ్లు, కొలామ్ (మన్నెవార్లు), కోయ (బినే కోయ, రాజ్ కోయ, పర్ధాన్, తోటి వంటి తెగలు కలవు. గోండ్ ఆదివాసీ తెగ నోగోబా జాతర, జంగుబాయి పండుగను ప్రధానంగా జరుపుకుంటారు. అంధ్ తెగ వారు పూలాజీ బాబా జయంతి, సిరాల్ పండుగను జరుపు కుంటారు. కొలామ్ తెగ వారు భీమా నాయక్ జాతర, నాయక్‌పోడ్ గాంధారి మైసమ్మ జాతర, లక్ష్మీ దేవర పండుగను జరుపుకొంటారు. చెంచులు భౌరాపూర్ జాతర, సలేశ్వరం జాతర, లొద్ది జాతర, కోయలు సమ్మక్క-సారలమ్మ జాతరలను జరుపుకొంటారు. దీంతో పాటు ఆదివాసీలు పెద్దల పండుగ, భూమి పండుగ, ఇప్పపూల పండుగ, చిక్కుడు కాయ, గోంగూర, మొక్కజొన్న పండుగలే కాక కోయ తెగలలో ఇంటి పేరుతో గల ఇలవేల్పుల పండుగలు జరుపుకుంటారు.

ఆదివాసీ దినోత్సవ నేపథ్యం

ఆదివాసీల హక్కులు, సంస్కృతి, సంప్రదాయాలు రక్షణకు ప్రపంచ దేశాలు నడుం కట్టి ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో 1982 ఆగస్టు 9వ తేదీన 26మందితో స్వతంత్ర మానవ హక్కుల నిపుణులతో వర్కింగ్ గ్రూప్ సమావేశం జరిగింది. తదనంతరం 1994లో యూఎన్‌వో జనరల్ అసెంబ్లీ కమిటీ సమావేశమైన రోజునే అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని జరపాలని తీర్మానించింది. అప్పటి నుంచి ప్రతీ యేటా ఆగస్టు 9వ తేదీన ప్రపంచ ఆదివాసీల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరుగుతోంది.

ఐటీడీఏలను బలోపేతం చేయాలి



కబ్బాక శ్రావణ్‌కుమార్, తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఐటీడీఏలను ప్రభుత్వం బలోపేతం చేయాలి. గిరిజన గ్రామాలు నేటికీ నిరాదరణకు గురవుతున్నాయి. గిరిజన అభివృద్ధికి బడ్జెట్‌లో లెక్కలు చూపుతున్నా అవి కాగితాలకే పరిమితమవతున్నాయి. ప్రభుత్వాలు మారుతున్నా ఆదివాసీల బతుకులు మారడం లేదు. ఐటీడీఏలను ప్రభుత్వాలు గాలికొదిశాయి. రాజ్యాంగం ఆదివాసీలకు కల్పించిన హక్కులు, చట్టాలను ప్రభుత్వాలు పటిష్టంగా అమలు చేయాలి.

నేడు కేయూలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

కేయూ క్యాంపస్, ఆగస్టు 8: కాకతీయ యూనివర్సిటీ సెనెట్ హాల్‌లో ఆగస్టు 9న శుక్రవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవ సంబురాలు నిర్వహిస్తామని ఆదివాసీ విద్యార్థి సంఘం కేయూ నేతలు గురువారం తెలిపారు. శుక్రవారం ఉదయం 8 గంటలకు కేయూ మొదటి గేటు నుంచి అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ వరకు ఆదివాసీ కల్చరల్ ర్యాలీ, పతాకావిష్కరణ, జ్యోతి ప్రజ్వలన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు. ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి, విశిష్ట అతిథులుగా ములుగు ప్రభుత్వ వైద్యకళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎ.భిక్షపతిరావు, వరంగల్ డీఎంహెచ్‌వో డాక్టర్ బి.సాంబశివరావు, హనుమకొండ డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఎ.అప్పయ్య, కేయూ ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ, రిటైర్డు అసోషియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సారయ్య దొరలు పాల్గొని మాట్లాడుతారని వెల్లడించారు.

హైకోర్టు ఏజీపీగా రూహీ నబీల నియామకం



వరంగల్ లీగల్, ఆగస్టు 8: రాష్ట్ర హైకోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా (ఏజీపీ)న్యాయవాది రూహీ నబీలను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు గురువారం ప్రకటన వెలువరించింది. హనుమకొండ అడ్వకేట్స్‌కాలనీ ప్రాంతానికి చెందిన రూహీ నబీల 2016లో న్యాయవాదిగా నమోదు చేసుకొని కొంతకాలం వరంగల్‌లో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. అనంతరం హైకోర్టులో తన ప్రాక్టీస్ ప్రారంభించారు. ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం ఉస్మానియా యూనివర్సిటీలో పూర్తి చేశారు. తన తండ్రి సీనియర్ న్యాయవాది మహ్మద్ ఖైమూద్ వద్ద న్యాయవాద వృత్తిని ప్రారంభించారు. చిన్న వయసులోనే ఏజీపీగా నియామకం కావడం పట్ల హనుమకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి.జీవన్‌గౌడ్, న్యాయవాదులు ఆనంద్‌మోహన్, జంగా స్వప్న, రమాదేవి, నరేందర్, రహెమాన్, అండాళ్ తదితరులు అభి నందనలు తెలిపారు.

మహిళా పాలిటెక్నిక్‌లో 12న స్పాట్ అడ్మిషన్లు

వరంగల్ ఎడ్యుకేషన్, ఆగస్టు 8: వరంగల్ నగరంలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లొమా ఇన్ కంప్యూటర్ కమర్షియల్ ప్రాక్టీస్ (సీసీపీ) మూడు సంవత్సరాల కోర్సులో ప్రవేశాల కోసం స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ ఎం.రామప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 11వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. 12వ తేదీన స్పాట్ అడ్మిషన్లు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

పీహెచ్‌డీ అడ్మిషన్లకు పచ్చజెండా

కేయూ పాలక మండలి కీలక నిర్ణయం ● వీసీ సర్చ్ కమిటీ మెంబర్‌కు ఈసీ సిఫార్సు



హైదరాబాద్ సచివాలయంలో సమావేశమైన కేయూ పాలక మండలి సభ్యులు

కేయూ క్యాంపస్, ఆగస్టు 8: కాకతీయ యూనివర్సిటీలో విద్యార్థులకు కొత్తగా పీహెచ్‌డీ అడ్మిషన్లు కల్పించేందుకు కేయూ అత్యున్నత పాలక మండలి పచ్చజెండా ఊపి అమోదముద్ర వేసింది. వర్సిటీ పీహెచ్‌డీ బాధిత విద్యార్థులకు న్యాయం చేయాలని నిర్ణయించారు. దీంతో వర్సిటీలో పీహెచ్‌డీ విద్యార్థులకు న్యాయం జరగనుంది. గురువారం మధ్యాహ్నం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్‌లో కేయూ ఇన్‌చార్జి వీసీ వాకాటి కరుణ నేతృత్వంలో కేయూ కొత్త పాలకమండలి తొలి సమావేశం జరిగింది. వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి, పాలకమండలి సభ్యులు ప్రొఫెసర్ బి.సురేశ్‌లాల్, డాక్టర్ నిమ్మ సుదర్శన్, డాక్టర్ కరుకాల అనితారెడ్డి, డాక్టర్ బొద్దిరెడ్డి రమారెడ్డి, డాక్టర్ నవీన్, సామాజిక వేత్త పుల్లూరి సుధాకర్, డాక్టర్ చిర్ర రాజు, ఏఎస్ఎం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుకుమారి, సామాజిక వేత్త చౌహాన్, వర్సిటీ ఫైనాన్స్ ఆఫీసర్ తోట రాజయ్యలు పాల్గొన్నారు.

తొలి పాలక మండలి సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గతంలో వర్సిటీలో పీహెచ్‌డీ అడ్మిషన్లలో అవకతవకలు జరిగాయని విద్యార్థులు క్యాంపస్‌లోని వర్సిటీ ప్రిన్సిపాల్ కార్యాలయంపై దాడి చేయడం, తదనంతరం టాస్క్‌ఫోర్స్ పోలీసులు విద్యార్థులను కొట్టడంతో రాష్ట్ర వ్యాప్తంగా కేయూ పీహెచ్‌డీల వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో వర్సిటీలోని అన్ని విభాగాల్లో నూతనంగా విద్యార్థులకు యూజీసీ నిబంధనలు, విద్యార్థుల మెరిట్ మేరకు పీహెచ్‌డీ అడ్మిషన్లు కల్పించాలని నిర్ణయం తీసుకున్నారు. అయితే వర్సిటీ అధికారులతో అంతర్గతంగా పీహెచ్‌డీ అడ్మిషన్లపై సమగ్రంగా చర్చించి విధి విధానాలు రూపొందించి విద్యార్థులకు కొత్తగా పీహెచ్‌డీ అడ్మిషన్లు కల్పించాలని నిర్ణయించారు. ఇప్పటికే విద్యార్థులు నష్టపోయారని, తొందరగా ఒకటి, రెండు రోజుల్లోనే పీహెచ్‌డీ అడ్మిషన్లపై తుది నిర్ణయం తీసుకుని అడ్మిషన్లు చేపట్టాలని పాలక మండలి సభ్యులు నిర్ణయించారు. వర్సిటీలో వివిధ విభాగాల డీన్లు, హెచ్‌వోడీలపై పీహెచ్‌డీ అడ్మిషన్ల ఖాళీలపై తప్పుడు సమాచారం ఇచ్చారని ఇన్‌చార్జి వీసీ వాకాటి కరుణ మండిపడినట్లు తెలిసింది. వర్సిటీలో పీహెచ్‌డీ అడ్మిషన్ల ఖాళీలపై తప్పుడు సమాచారం ఇచ్చిన డీన్లు, హెచ్‌ఓడీలపై ఎందుకు క్రిమినల్ కేసులు నమోదు చేయకూడదని కరుణ అన్నట్లు సమాచారం. అలాగే వర్సిటీ క్యాంపస్ చుట్టూ ప్రహరీ నిర్మాణం కోసం పాలక మండలి సభ్యులు తీవ్రంగా చర్చించారు. ప్రహరీ నిర్మాణంలో క్షేత్రస్థాయిలో ఏర్పడుతున్న ఇబ్బందులపై చర్చించారు. వర్సిటీ భూమి ఇంచు కూడా కబ్జాకు గురికాకుండా సర్వే ప్రకారం 100శాతం రక్షించాలని నిర్ణయించారు. ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు గురి కాకుండా చిత్తశుద్ధితో భూములను రక్షించాలని సమావేశంలో నిర్ణయించారు.

కాగా, వర్సిటీ క్యాంపస్ మొత్తం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. బ్లాక్ ఆఫ్ లేని సీసీ కెమెరాలను ఆధునీకరించాలని, డేటా బ్యాకప్ ఎక్కువగా ఉండేలా చూడాలని నిర్ణయించారు. అలాగే నూతనంగా వర్సిటీలో మూడు హాస్టళ్లలో డైనింగ్ హాళ్లు నిర్మించాలని, హాస్టళ్లకు అవసరమైన ఫర్నిచర్ కొనుగోలుకు అనుమతి ఇచ్చారు. అలాగే పార్టుటైమ్, అకడమిక్ కన్సల్టెన్స్‌గా విధులు నిర్వహిస్తున్న అధ్యాపకులకు పాలక మండలి సమావేశం తీపి కబురును నింపింది. వర్సిటీలో మొత్తంగా పార్టుటైమ్, కన్సల్టెన్స్ అధ్యాపకుల్లో వర్సిటీ శాంక్షన్ పోస్టుల్లో పనిచేస్తున్న అధ్యాపకులను అప్‌గ్రేడ్ చేసి కాంట్రాక్టు అధ్యాపకులుగా నియమించాలని నిర్ణయించారు. అయితే శాంక్షన్ బడ్జెట్ పోస్టులు, ఎస్ఎఫ్‌సీ కోర్సుల్లో పనిచేస్తున్న అధ్యాపకులకు ఎంత మేర బడ్జెట్ అవసరమవుతుందో చూడాలని, వారి వివరాలను తీసుకుని దాదాపుగా 40 మందిని కాంట్రాక్టు అధ్యాపకులుగా అప్‌గ్రేడ్ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి పాలక మండలి సిఫార్సు చేసింది. కాంట్రాక్టు అధ్యాపకులుగా అప్‌గ్రేడ్ అయితే నెల నెలా జీతం వచ్చి అధ్యాపకుల కుటుంబాలు సుఖసంతోషాలతో ఉంటారని పాలకమండలి సభ్యులు సిఫార్సు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం దీనిపై తుది నిర్ణయం వెలువరించనుంది. నాన్ బడ్జెట్ పోస్టులు, ఎస్ఎఫ్‌సీ కోర్సుల్లో పూర్తి వర్క్‌లోడ్‌తో పనిచేస్తున్న పార్టుటైమ్ అధ్యాపకుల విషయంలో తుది నిర్ణయం తీసుకోలేదు.

వీసీ కోసం..

రాష్ట్రప్రభుత్వం అన్ని వర్సిటీలకు కొత్త వైస్‌చాన్స్‌లర్లను నియమించనున్న నేపథ్యంలో కాకతీయ యూనివర్సిటీకి ఈసీ నామినీగా ఒక్కరిని ఎంపిక చేయాల్సి ఉంది. దీని కోసం ముగ్గురు అనుభవజ్ఞులైన మాజీ వైస్ చాన్స్‌లర్లను పేర్లను ఈసీ సిఫార్సు చేయాల్సి ఉంది. దీనిలో భాగంగా గురువారం పాలక మండలి ముగ్గురిని ఎంపిక చేశారు. అయితే వీరిలో ఒక్కరిని ఖరారు చేయాల్సి ఉంది. సోమవారం మరోదఫా పాలక మండలి సభ్యులు వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశంతో సమావేశమై ఈసీ నామినీగా ముగ్గురిలో ఒక్కరిని సిఫార్సు చేయనున్నారు.

రిజిస్ట్రేషన్లపై కొత్త అధికారుల కొర్రీలు

● నిబంధనల పేరిట ఇబ్బందులు ● 2,500కు పైగా పెండింగ్‌లో మ్యుటేషన్ సర్టిఫికెట్లు

రాంనగర్, ఆగస్టు 8: నూతన సబ్ రిజిస్ట్రార్లు ఆస్తుల రిజిస్ట్రేషన్ విషయంలో కొర్రీలు పెడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు తెలిసింది. బదిలీ అయిన సబ్ రిజిస్ట్రార్లు చేసిన ఆస్తుల రిజిస్ట్రేషన్‌లకు సంబంధించిన మ్యుటేషన్ సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని సమాచారం. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 13 కార్యాలయాల్లోని అటెండర్ నుంచి జిల్లా రిజిస్ట్రార్ వరకు బదిలీ అయిన విషయం తెలిసిందే. వీరి స్థానంలో నూతన సిబ్బంది బాధ్యతలు చేపట్టారు.

హనుమకొండలోని రిజిస్ట్రేషన్ కార్యాలయం



మ్యుటేషన్ సర్టిఫికెట్లలో..

రిజిస్ట్రేషన్ జరిగాక డాక్యుమెంట్ స్కాన్ చేశాక మ్యుటేషన్ సర్టిఫికెట్ సబ్ రిజిస్ట్రార్ సంతకంతో జారీ చేస్తారు. దీనికి రెండు రోజులు సమయం తీసుకుంటారు. కాగా, బదిలీ అయిన సబ్ రిజిస్ట్రార్లు రిలీవ్ అయ్యే రోజు వరకు రిజిస్ట్రేషన్‌లు చేశారు. దీంతో జారీకాని మ్యుటేషన్ సర్టిఫికెట్స్ 2500కు పైగానే పెండింగ్‌లో ఉన్నట్లు తెలిసింది. బదిలీ అయిన వారు చేసిన రిజిస్ట్రేషన్‌లకు సంబంధించిన మ్యుటేషన్ సర్టిఫికెట్స్‌పై తాము సంతకాలు పెట్టమని నూతన సబ్ రిజిస్ట్రార్లు మొండికేస్తున్నట్లు సమాచారం. దీంతో ఆ సర్టిఫికెట్లు పెండింగ్‌లో ఉన్నట్లు తెలిసింది. ఇక తల్లిదండ్రులు, వారి ఆస్తులను పిల్లలకు గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేసే విషయంలో కొర్రీలు పెట్టి చేయడం లేదని సమాచారం. ఇళ్ల రిజిస్ట్రేషన్ విషయంలో లేనిపోని నిబంధనల పేరిట చేయడం లేదని తెలిసింది.

తగ్గిన రిజిస్ట్రేషన్లు

నూతన సబ్ రిజిస్ట్రార్ల వైఖరితో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా అన్ని కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్‌లు తగ్గినట్లు సమాచారం. హనుమకొండలోని జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ప్రతీ రోజు 100కు పైగా ఆస్తుల రిజిస్ట్రేషన్‌లు జరుగుతుండేవి. మూడు రోజులుగా 50లోపే జరుగుతున్నట్లు అధికారికంగా తెలిసింది. నూతన సబ్ రిజిస్ట్రార్ల వైఖరితో ఆస్తుల రిజిస్ట్రేషన్‌లు చేసుకునే వారు సైతం ముందుకు రావడంలేదని సమాచారం. ప్రస్తుతం నెలకొన్న గందరగోళ వైఖరిపై ఇన్‌చార్జి రిజిస్ట్రార్ సుభాషిణి సబ్ రిజిస్ట్రార్లతో భేటీ అయ్యి ఆస్తుల రిజిస్ట్రేషన్ విషయంలో స్పష్టత ఇవ్వకుంటే వరంగల్‌లో రియల్ దందా కుంటుపడే అవకాశాలున్నాయి. శాఖకు ఆదాయం తగ్గే అవకాశం ఉంది.

భార్యకు గుడికట్టి, విగ్రహం పెట్టిన భర్త



కొత్తగూడ, ఆగస్టు 8 : మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం ఓటాయి గ్రామంలో భార్యకు భర్త గుడికట్టి విగ్రహం పెట్టిన సంఘటన చోటు చేసుకుంది. కొత్తగూడ మండలంలోని ఓటాయికు చెందిన కుడికాల రమేష్ భార్య సరస్వతి సంవత్సరం క్రితం మృతి చెందింది. ఆమె జ్ఞాపకార్థం భర్త రమేష్ తన భార్య పోలికలతో విగ్రహం చేయించాడు. తన కుమారులు ప్రశాంత్, రోహిత్‌తో కలిసి రమేష్ తన భార్యకు కట్టిన గుడిని, విగ్రహన్ని గురువారం ఆవిష్కరించారు.

గుండెపోటుతో వృద్ధురాలి మృతి

ఆర్టీసీ బస్సులో వస్తుండగా ఘటన ● మృతురాలు వరంగల్ జిల్లా వాసి

తొర్రూరు (మహబూబాబాద్ జిల్లా), ఆగస్టు 8 : గుండెపోటుతో ఓ వృద్ధురాలు మృతి చెందిన ఘటన గురువారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో చోటు చేసుకుంది. స్థానికులు, 108 సిబ్బంది తెలిపిన ప్రకారం. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం పెరికేడు గ్రామానికి చెందిన మామిండ్ల గౌరమ్మ (70) అనే వృద్ధురాలు తన ఆరోగ్యం బాగా లేకపోవడంతో ఉదయం తొర్రూరు ఆస్పత్రికి చికిత్స కోసం కూతురు కొమురమ్మతో కలిసి రాయపర్తి వరకు ఆటోలో వచ్చింది. అక్కడి నుంచి ఆర్టీసీ బస్సులో తొర్రూరుకు వస్తుండగా మార్గమధ్యలో ఛాతివద్ద నొప్పి రావడంతో ప్రయాణికులు కొం దరు 108కి సమాచారం ఇచ్చారు. దీంతో బస్సు తొర్రూరు బస్టాండుకు చేరుకోగానే అంబులెన్స్‌లో గౌరమ్మను తొర్రూరు పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందిందని డాక్టర్లు నిర్ధారించారు. కాగా, మృతురాలి భర్త గతంలో మరణించగా, ఆమె ముగ్గురు కుమారులు, కుమార్తె ఉన్నారు. తన చేతులమీదే తల్లి మృతి చెందడంతో కుమార్తె విలపించిన తీరు పలువురిని కంటతడి పెట్టించింది.



మామిండ్ల గౌరమ్మ





ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టపరమైన చర్యలు

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

వరంగల్ క్రైం, ఆగస్టు 8: కాలేజీల్లో విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో హెచ్చరించారు. జూనియర్ల పట్ల సీనియర్లు స్నేహపూర్వకంగా ఉండాలన్నారు.

జూనియర్లకు సీనియర్లు మార్గదర్శకంగా ఉండాలని సూచించారు. ర్యాగింగ్ అనేది అమానుష చర్య అన్నారు. తోటి విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించడం మంచి విద్యార్థుల లక్షణం కాదన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడి కేసులపాలై భవిష్యత్ పాడుచేసుకోవద్దన్నారు. అధ్యాపకులు ర్యాగింగ్‌ను వ్యతిరేకించే విధంగా నూతన విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెంపొందించాలన్నారు. ర్యాగింగ్‌కు గురయ్యే వారు 100 డయల్ చేయాలని అంబర్ కిషోర్ ఝా సూచించారు.



కుట్టు మిషన్లు, సర్టిఫికెట్లు అందజేసిన ఎమ్మెల్యే నాగరాజు

మహిళలు ఆర్థికంగా ఎదగాలి: ఎమ్మెల్యే

పోచమ్మమైదాన్, ఆగస్టు 8: వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. పైడిపెల్లిలో గురువారం నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ తెలంగాణ భవన నిర్మాణ - ఇతర నిర్మాణ కార్మిక మండలి సౌజన్యంతో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు, కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. కార్పొరేటర్ జన్ను షిభారాణిఅనిల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా హాజరై అందజేశారు. కార్యక్రమంలో ఏడీ అశోక్, నిర్వాహకురాలు అనూష, వర్ధన్నపేట కాంగ్రెస్ అధికార ప్రతినిధి నిమ్మని శేఖర్, జన్ను అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

జిల్లా అగ్నిమాపక అధికారి బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు స్వీకరిస్తున్న శ్రీధర్‌రెడ్డి

మట్టెవాడ, ఆగస్టు 8: వరంగల్ జిల్లా అగ్నిమాపక అధికారిగా సింగిరెడ్డి శ్రీధర్‌రెడ్డి గురువారం మట్టెవాడలోని అగ్నిమాపక కేంద్ర కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. 1993లో సింగిరెడ్డి శ్రీధర్‌రెడ్డి అగ్నిమాపక శాఖలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్‌గా మెట్‌పల్లి, సిరిసిల్ల, జగిత్యాల, మంచిర్యాలలో పని చేశారు. 2010 ఏడీఎఫ్ఓగా పదోన్నతి పొంది ఖమ్మంలో పని చేశారు. 2012లో జిల్లా అగ్నిమాపక అధికారిగా పదోన్నతి పొంది మహబూబ్‌నగర్, మెదక్, రంగారెడ్డి జిల్లాల్లో పనిచేశారు. బాధ్యతలు స్వీకరించిన శ్రీధర్‌రెడ్డిని అగ్నిమాపక శాఖ విభాగంలోని ఉద్యోగులు బొకేలు అందించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో వరంగల్ అగ్నిమాపక శాఖ కార్యాలయ పర్యవేక్షకులు అనిల్ కుమార్, సిబ్బంది ఉస్మాన్ అలీ, స్టేషన్ ఫైర్ ఆఫీసర్, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాల వంటగదిలో చోరీ

గీసుగొండ, ఆగస్టు 8: శాయంపేట హైస్కూల్లో బుధవారం రాత్రి చోరీ జరిగి మధ్యాహ్న భోజన బియ్యాన్ని, వంటపాత్రలను ఎత్తుకెళ్లినట్లు హెచ్ఎం సంపత్‌రావు తెలిపారు. గురువారం వంట సామగ్రి తీసుకువెళ్లటానికి వంట నిర్వాహకులు గది వద్దకు రాగా గది తాళం పగులగొట్టి ఉన్నట్లు గుర్తించామన్నారు. వంట పాత్రలతోపాటు 35కిలోల బియ్యాన్ని దొంగిలించినట్లు చెప్పారు. కాగా పాఠశాలను ఎస్ఐ కుమార్ పరిశీలించి వంట నిర్వాహకురాలు పులి కౌసల్య పోలీసులకు ఫిర్యాదు చేయడంతో, కేసు నమోదైనట్టు వెల్లడించారు.

వాహనదారులకు జరిమానా

మట్టెవాడ, ఆగస్టు 8: మద్యం తాగి వాహనం నడిపిన కేసులో 9 మంది వాహనదారులకు గురువారం వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గుర్రపు వీరస్వామి జరిమానా విధించినట్లు వరంగల్ ట్రాఫిక్ సీఐ రామకృష్ణ తెలిపారు. మద్యం తాగి వాహనం నడిపి ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడ్డ 9 మంది వాహనదారులకు రూ. 15వేల జరిమానా, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన ఐదుగురు వాహనదారులకు రూ.4,500 జరిమానా విధించినట్లు ట్రాఫిక్ సీఐ తెలిపారు.

బుక్‌స్టాల్లో చోరీ..

కరీమాబాద్, ఆగస్టు8: నగరంలోని ఫోర్ట్‌రోడ్ సాయిబాబా ఆలయం సమీపంలోని శ్రీనివాస బుక్ స్టాల్‌లో చోరీ జరిగినట్టు మిల్స్‌కాలనీ పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం ఫోర్ట్‌రోడ్ ప్రాంతానికి చెందిన గండె శ్రీనివాస్ 15 ఏళ్లుగా బుక్‌స్టాల్‌ను నడుపుతున్నాడు. బుధవారం రాత్రి షాపు మూసివేసి ఇంటికి వెళ్లాడు. గురువారం ఉదయం షాపు తెరవడానికి వచ్చి చూడగా షెటర్ తాళాలు పగులగొట్టి ఉంది. లోనికి వెళ్లి చూడగా కౌంటర్‌లో ఉన్న నగదు రూ.1.90 లక్షలు కనిపించలేదు. దీంతో శ్రీనివాస్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

విలీన గ్రామాలపై నిర్లక్ష్యం

- సమస్యల వలయంలో మూడో డివిజన్
- అస్తవ్యస్తంగా డ్రెయినేజీలు
- విచ్చలవిడిగా పందుల సంచారం
- పారిశుధ్య నిర్వహణ లేక ప్రజలు సతమతం

పోచమ్మమైదాన్, ఆగస్టు 8: నగర కేంద్రానికి అతి చేరువలో ఉన్న 3వ డివిజన్‌లో సమస్యలు తాండవిస్తున్నాయి. పట్టించుకునే వారు లేకపోవడంతో విలీన గ్రామాల ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారు. గ్రేటర్ వరంగల్ పరిధిలోని 3వ డివిజన్‌లో విలీన గ్రామాలైన పైడిపెల్లి, ఆరెపల్లి, కొత్తపేట వాసులు పారిశుధ్య సమస్యలతో సావాసం చేస్తున్నారు. వీధి దీపాలు, అధ్వానంగా డ్రెయినేజీలతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రేటర్ పరిధిలో ఉన్నప్పటికీ డివిజన్‌లో పారిశుధ్య సమస్య వెంటాడుతోంది. పైడిపెల్లి, ఆరెపల్లి గ్రామాల శివారుల్లో పలువురు వ్యర్థాలు పడేస్తుండటంతో పారిశుధ్య సమస్య తీవ్రంగా మారింది. దీనికి తోడు మునిసిపల్ శానిటరీ కార్మికులు పారిశుధ్య పనులలో అలసత్వం వహిస్తూ వ్యర్థాలను తొలగించక పోవడంతో దుర్వాసన వెదజల్లుతుందని, దోమలు స్వైర విహారం చేస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీటికి తోడు విలీన గ్రామాల్లో వీధి కుక్కలు, కోతుల బెడద విపరీతంగా పెరిగిపోయిందని చెబుతున్నారు. డివిజన్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనిచేయడం లేదంటున్నారు.



పైడిపెల్లిలో రోడ్డుపై సంచరిస్తున్న పందులు

రోడ్లపై ప్రవహిస్తున్న డ్రెయినేజీ నీరు

3వ డివిజన్ పరిధిలోని విలీన గ్రామాల్లో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. డ్రెయినేజీలు సరిగాలేక అనేక చోట్ల మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తోంది. దీంతో డివిజన్ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లపై మురుగు నీటితో దుర్వాసన వస్తుందని, రాత్రులు దోమలు స్వైర విహారం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాక పైడిపెల్లి, ఆరెపల్లి, కొత్తపేట గ్రామాల్లో పలుచోట్ల అంతర్గత రోడ్లు అధ్వానంగా కనబడుతున్నాయి.

విచ్చలవిడిగా పందుల సంచారం

పైడిపెల్లిలో పందులు విచ్చలవిడిగా సంచరిస్తున్నాయి. అంతేకాక గ్రామంలోని మధ్యగూడెం వెళ్లే దారిలో జనవాసాల మధ్య పందులను పెంచుతున్నారని, రోడ్లపైనే పందులకు దాణా, మిగిలిపోయిన ఆహారం వేయడం వల్ల తీవ్ర దుర్వాసన వెదజల్లుతుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పందులు నివాసముండే చోట రొచ్చు తయారై దోమలు స్వైర విహారం చేస్తున్నాయని, ఎన్నిసార్లు మునిసిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.



పైడిపెల్లిలో జనవాసాల మధ్య నిలిచిన వర్షపు నీరు, డ్రెయినేజీ నీరు

సమస్యల పరిష్కారంపై దృష్టి



డివిజన్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారంపై దృష్టి సారిస్తున్నాం. సమస్యలను పరిష్కరించేందుకు ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నా. స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తా. డ్రైయినేజీలు, శానిటేషన్ సమస్యల పరిష్కారానికి అన్ని విధాలుగా కృషి చేస్తా.

- జన్ను షిభారాణిఅనిల్, 3వ డివిజన్ కార్పొరేటర్

ఓపెన్ స్కూల్‌ను సద్వినియోగం చేసుకోవాలి



ఓపెన్ స్కూల్ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డీఈవో వాసంతి

వరంగల్ ఎడ్యుకేషన్, ఆగస్టు 8: ఓపెన్ స్కూల్ ద్వారా నిర్వహిస్తున్న ఓపెన్ టెన్త్, ఇంటర్‌లలో ప్రవేశాలు పొంది మధ్యలో చదువు మానేసిన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ డీఈవో డి.వాసంతి అన్నారు. గురువారం డీఈవో కార్యాలయంలో ఓపెన్ స్కూల్ ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ మురాల శంకర్‌రావుతో కలిసి ఆమె ఓపెన్ స్కూల్ ప్రవేశాల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వివిధ కారణాలతో చదువుకు దూరమైన వారు ఓపెన్ స్కూల్ ద్వారా మళ్లీ విద్యను నేర్చుకోవచ్చునన్నారు. సెలవు దినాల్లో తరగతులు విని పరీక్షలు రాసే అవకాశం ఓపెన్ స్కూల్ విధానంలో ఉంటుందన్నారు. జిల్లాలో మధ్యలో చదువు మానేసిన వారు ఓపెన్ స్కూల్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏడీ జ్ఞానేశ్వర్‌రావు, డీఎస్‌వో డాక్టర్ శ్రీనివాస్, జీసీడీవో ఫ్లోరెన్స్, ఎంఈవో రత్నమాల, సీసీ ఎస్బీ శ్రీనివాస్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

'దళితులకు నిధులు కేటాయించాలి'



ధర్నా నిర్వహిస్తున్న దళిత సంఘాల నాయకులు

ఖిలావరంగల్, ఆగస్టు 8: జనాభా దామాషా ప్రకారం దళితులకు నిధులను కేటాయించి, ప్రైవేట్ రంగంలో ప్రమోషన్లలో రిజర్వేషన్‌లు అమలుచేయాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి అరూరికుమార్, డీహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి జన్ను రవి, డీబీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ఖిలావరంగల్ పెట్రోల్‌పంపు వద్ద వివిధ దళిత సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 18శాతం ఎస్సీ జనాభా ఉందని, బడ్జెట్ కేటాయింపులు మాత్రం 16శాతం ప్రాతిపాదికన కేంద్రం కేటాయించిందని వాపోయారు. కేంద్ర బడ్జెట్ హెచ్‌పీఎస్ గిరిజనుల బడ్జెట్ అంకెల గారడీగా మారిందన్నారు. కార్యక్రమంలో డీ హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు సంగీ ఏలేందర్, కేవీపీఎస్ ఉసిల్ల కుమార్, టీకేఎంయూ వరంగల్ జిల్లా కార్యదర్శి లక్కపల్లి కుమార్,ఖిలావరంగల్ మండల కార్యదర్శి రాచర్ల రాజేందర్, మంద నవీన్, నర్సింగ్, కిరణ్, ఆవుల ఉదయ్, మంద కృష్ణ, దరిపెల్లి కుమార్, బి.శ్రీనివాస్, కిరణ్ పాల్గొన్నారు.



కమిషనర్‌కు మొక్కను అందిస్తున్న రాజేందర్ రెడ్డి

ఏసీగా రాజేందర్‌రెడ్డి బాధ్యతలు

వరంగల్ కార్పొరేషన్, ఆగస్టు 8: బల్దియాకు అదనపు కమిషనర్‌గా పోస్టింగ్‌పై వచ్చిన చింతకుంట్ల రాజేందర్‌రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడేను కలిసి పూల మొక్కను అందించారు. రాజేందర్‌రెడ్డి హైదరాబాద్ నుంచి వరంగల్ కు బదిలీపై వచ్చారు. అలాగే బల్దియా డిప్యూటీ సిటీ ప్లానర్‌గా రవీంద్ర రాడేకర్ సాయంత్రం బాధ్యతలు చేపట్టారు.

తీజ్ వేడుకల్లో బీజేపీ నేతలు



బోరింగ్ తండలో వేడుకల్లో పాల్గొన్న నేతలు

సంగెం, ఆగస్టు 8: గిరిజనులు సంప్రదాయబద్ధంగా జరుపుకునే తీజ్ వేడుకలు పల్లార్‌గూడ బోరింగ్‌తండా, పోచ మ్మ త ం డాల్లో ఘనంగా గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం పలు పథకాలను ప్రవేశపెట్టి పేద గిరిజనులకు అండగా నిలుస్తుందని చెప్పారు. ములుగు జిల్లా కేంద్రంలో గిరిజన యూనివర్సిటీని స్థాపించిన ఘనత కేంద్ర ప్రభుత్వానికే దక్కిందన్నారు. డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తండాల్లోని గిరిజనుల కుటుంబాలకు ఉపాధి అవకాశాలను కలిపించి ఆర్థికంగా ఎదిగేందుకు సహకారం అందిస్తోందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ కాళీప్రసాద్, నాయకులు ముల్క ప్రసాద్, మొలుగూరి శ్రీనివాస్, జిల్లా కోశాధికారి పగడాల రాజ్ కుమార్,మండల పార్టీ అధ్యక్షుడు బుట్టి కుమారస్వామి యాదవ్, బాధవత్ రాజన్,దామెర్పుల చంద్రమౌళి, భరత్,అవనిగంటి సతీష్,ముకుందం పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్‌లో అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

మట్టెవాడ, ఆగస్టు 8: తెలంగాణ ఓపెన్ స్కూల్ నేతృత్వంలో నిర్వహిస్తున్న వరంగల్ క్రిస్టియన్ కాలనీలోని యూనిక్ స్కూల్ అధ్యయన కేంద్రంలో ఓపెన్ టెన్త్, ఇంటర్మీడియేట్ తెలుగు, ఉర్దూ మీడియంలో అడ్మిషన్లకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు స్కూల్ ఏ1 కోఆర్డినేటర్ సమీ ఉల్లా బేగ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబరు 10 వరకు దరఖాస్తులు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. పది, ఇంటర్ చదువులను మధ్యలో ఆపేసిన వారు వన్ సిట్టింగ్‌లో కోర్సులు పూర్తి చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. సెలవు రోజుల్లో తరగతులు నిర్వహిస్తామని, ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు ఉన్నత చదువులు చదుకోవచ్చునని పేర్కొన్నారు. జీవో 170 మేరకు ప్రభుత్వ ఉద్యోగాల్లోనూ అవకాశం ఉందని స్పష్టం చేశారు. వివరాలకు సెల్ నెం 7396135390లో సంప్రదించాలని కోరారు.

నగరంలో స్వచ్ఛదనం-పచ్చదనం

ఖిలావరంగల్, ఆగస్టు 8: నగరంలో స్వచ్ఛదనం -పచ్చదనం గురువారం నాటికి నాలుగో రోజుకు చేరింది. శివనగర్, ఖిలావరంగల్ పడమరకోట, తూర్పుకోట, క్రిస్టియన్‌కాలనీ, లేబర్‌కాలనీలలో ఇంటింటి పారిశుధ్య పనులు చేపట్టారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు వస్కుల బాబు, దిడ్డి కుమారస్వామి, సోమిశెట్టి ప్రవీణ్, వెల్పుగొండ సువర్ణసురేష్, భైరబోయిన ఉమాదామోదర్‌యాదవ్, టీపీసీసీ కార్యదర్శి కొత్తపెల్లి శ్రీనివాస్, బెడిద వీరన్న, బోయిని దూడయ్య, నలిగంటి బెబ్బులి, రేణికుంట్ల శివ, సంగరబోయిన చందర్, ముఖబీర్, పాల్గొన్నారు.

- గిర్మాజీపేట: అబ్బనికుంటలో కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో బల్దియా సిబ్బంది ఇంటింటికి తిరిగి పరిసరాల పరిశుభ్రతను వివరించారు. సిబ్బంది, అంగన్‌వాడీ,ఆశ వర్కర్‌లు, ఎ.ఎన్.ఎంలు, మెప్మా ఆర్‌పీలు అబ్బనికుంటలో ఇంటింటికి తిరిగి ఆయా ప్రాంతాలలో పేరుకుపోయిన మురికికాలువను శుభ్రం చేశారు. కార్యక్రమంలో రాజు,సాగర్,నాగరాజు,ఈశ్వర్ పాల్గొన్నారు.
- సంగెం: గవిచర్ల, తిమ్మాపురం,మొండ్రాయి గ్రామాల్లో స్వచ్ఛదనం కార్యక్రమంలో సంగెం ఎంపీడీవో కాసర్ల రవీందర్ పాల్గొన్నారు. గ్రామపంచాతీ సిబ్బందితో కలిసి మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఆశ వర్కర్లు, ఎన్ఎంలు, మహిళ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

వరంగల్ కలెక్టరేట్, ఆగస్టు 8: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి డిమాండ్ చేశారు. గురువారం కలెక్టరేట్ ఏఓ శ్రీకాంత్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సూరి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి ఏడు నెల లు కావస్తున్నా హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ధరణి సమస్యలు పరిష్కరించి, కౌలు రైతుల గుర్తింపునకు చర్యలు చేపట్టాలన్నారు. స్కాలర్‌షిప్స్, ఫీజు రియింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ వరంగల్ డివిజన్ సహాయ కార్యదర్శి అర్షం అశోక్, నాయకులు మోహన్, అర్షం సుధాకర్, ఐత ఎల్లయ్య, పీడీఎ స్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.నరసింహారావు, వంశీ పాల్గొన్నారు.

దాడికి పాల్పడిన వ్యక్తిపై కేసు

కరీమాబాద్, ఆగస్టు 8: దాడికి పాల్పడినందుకు ఓ వ్యక్తిపై మిల్స్‌కాలనీ పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ మల్లయ్య కథనం ప్రకారం మామునూరుకు చెందిన దండు చిట్టిబాబు అనే వ్యక్తి ఓ పత్రికలో విలేకరిగా పనిచేస్తున్నాడు. బెస్తం చెరువు గుడిసెవాసుల విషయమై అక్కడి నాయకుడైన ధర్మారపు సాంబమూర్తి అనే వ్యక్తి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు పత్రికలో వార్తను రాయగా అది ప్రచురితమైంది. ఇది మనసులో పెట్టుకున్న సాంబమూర్తి, మరోవ్యక్తితో కలిసి గురువారం శంభునిపేట ప్రాంతంలో దారిలో అడ్డగించి దాడి చేసి, ఫోన్ లాక్కొని, చంపుతానని బెదిరించాడు. దీంతో సాంబమూర్తి చిట్టిబాబు ఫిర్యాదు చేయడంతో గురువారం కేసు నమోదు చేశారు.

భద్రకాళి ఫోర్‌షోర్ బండ్ వెనుక ప్రాంతాన్ని
రెసిడెన్షియల్ జోన్‌గా మార్చాలి

మట్టెవాడ, ఆగస్టు 8: భద్రకాళి ఫోర్‌షోర్ బండ్ వెనుక ప్రాంతాన్ని రెసిడెన్షియల్ జోన్‌గా మార్చాలని, బఫర్ జోన్ నిర్ధారణ చేయాలని భద్రకాళి ట్యాంక్ బండ్ ఏరియా అభివృద్ధి సమితి అధ్యక్షుడు మర్రి రవీందర్ కోరారు. గురువారం గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సిటీ ప్లానర్ శైలజకు వినతిపత్రం సమర్పించారు. రవీందర్ మాట్లాడుతూ సరస్సుల సంరక్షణ కోసం సరస్సుల పరిరక్షణ కమిటీ (ఎస్‌పీసీ) సెల్ ఏర్పాటు చేయాలన్నారు. భద్రకాళి ఫోర్‌షోర్ బండ్ వెనుక ప్రాంతంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి ప్రభుత్వ భూమి కేటాయింపు, భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేశారన్నారు. హంటర్‌రోడ్ ఇరువైపులా ఉన్న ఓపెన్ ప్లాట్ల భద్రకాళి ఫోర్‌షోర్ బండ్ వెనుక ప్రాంతాన్ని రెసిడెన్షియల్ యాజ్ జోన్‌గా మార్చాలని, బఫర్ జోన్ స్థిరీకరణ కోసం వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో సభ్యులు జలందర్, సం జీవ్, వలబోజు శ్రీనాథ్, బోయిని రవి, శ్రీరామోజు రాము, పారబోయిన సమ్మయ్య, సాయిలు, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.



సిటీ ప్లానర్‌కు వినతిపత్రం ఇస్తున్న మర్రి రవీందర్, కాలనీ వాసులు

సర్వేనెంబర్ల ప్రకారమే భూములకు హద్దులు

గీసుగొండ, ఆగస్టు 8: మొగిలిచర్లలో టీపన్ను చెల్లిస్తే రెవెన్యూ అధికారులు హద్దులు నిర్ణయించారని రెడ్డిపాలెంకు చెందిన రైతులు నరసింహారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, మాధవరెడ్డిలు తెలిపారు. అయితే రెవెన్యూ అధికారులు నిర్ణయించిన హద్దురాళ్లను పక్క రైతులు తొలగించారని వారు తహసీల్దార్‌ను గురువారం కలిసి వినతిపత్రం అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తప్పుడు సర్వేలతో భూములను ఆక్రమిస్తున్నారని పక్క రైతులు ఆరోపించడం సరికాదన్నారు.

ప్లాన్ ప్రకారమే చైన్‌స్నాచింగ్

- భూపాలపల్లి నుంచి స్కూటీపై వచ్చి స్నాచింగ్..
- జిగ్‌జాగ్ స్పీడ్‌తో భూపాలపల్లికి పరారీ
- పోలీసుల అదుపులో నిందితులు?

మట్టెవాడ, ఆగస్టు 8: నగరంలోని కొత్తవాడలో జూలై 30న జరిగిన చైన్ స్నాచింగ్ భూపాలపల్లి జిల్లాకు చెందిన గంజాయి గ్యాంగ్ పనేనని పోలీసులు నిర్ధారణకు వచ్చినట్టు తెలుస్తోంది. గంజాయి స్మగ్లింగ్, గంజాయి వ్యసనానికి బానిసైన ఇద్దరూ యువకులు వరంగల్ కొత్తవాడలో వనజ అనే మహిళ మెడలోంచి చైన్‌స్నాచింగ్‌కు పాల్పడ్డరని పోలీసులు గుర్తించారు. స్నాచింగ్ అనంతరం సీసీ కెమెరాలకు చిక్కకుండా జిగ్‌జాగ్ రూట్‌లో ట్రావెలింగ్ చేసి భూపాలపల్లికి స్కూటీపై పరారైనట్లు గుర్తించారు.

స్కూటీపై వచ్చి స్నాచింగ్..

ఓ యువకుడు జూలై 30న భూపాలపల్లి నుంచి స్కూటీపై హనుమకొండకు చేరుకోగా, మరో యువకుడు ఆర్టీసీ బస్సులో వరంగల్‌కు చేరుకున్నట్టు పోలీసులు తేల్చారు. సాయంత్రం ఇద్దరూ కలిసి వరంగల్ నగరంలో స్కూటీపై తిరుగుతూ కొత్తవాడ ప్రాంతంలో మడెలయ్య గుడి వద్ద చీకటిగా ఉన్న ప్రాంతాన్ని ఎంచుకుని అటువైపు వెళ్తున్న వనజ మెడలోంచి చైన్ స్నాచింగ్‌కు చేశారు. అనంతరం స్కూటీపై స్పీడ్‌తో అదే రోజు రాత్రి ములుగు రోడ్డులోని ఒక హాస్టల్ వద్ద మరో మిత్రున్ని కలిసి స్కూటీపై భూపాలపల్లికి పరారయ్యారు. రెండు రోజుల తర్వాత స్నాచర్లిద్దరూ భూపాలపల్లి నుంచి హైదరాబాద్‌కు వెళ్లి బంగారు గొలుసును విక్రయించి డబ్బులను పంచుకుని భూపాలపల్లికి వెళ్లినట్టు భావిస్తున్నారు. ప్రధాన నిందితులు భూపాలపల్లికి వెళ్లగా మరో నిందితుడు జమ్మికుంటలోని తమ సమీప బంధువులు ఇంటికి వెళ్లినట్టు తెలిసింది.

పోలీసుల అదుపులో నిందితులు?


మంగళవారం రాత్రి నిందితుడికి సంబంధించిన ఒక ఫుటేజీ పోలీసులకు చిక్కడంతో నిందితులను పట్టుకునేందుకు భూపాలపల్లికి వెళ్లి, నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. మరో నిందితుడు జమ్మికుంటలో ఉన్నట్లు సమాచారం అందడంతో ప్రత్యేక బృందం మరో నిందితుడి అదుపులోకి తీసుకున్నారని తెలిసింది. నిందితులు గంజాయి స్మగ్లింగ్, గంజాయి వాడుతుంటారని సమాచారం. ప్రధాన నిందితుడు 20 రోజుల క్రితమే గంజాయి స్మగ్లింగ్ కేసులో రాజమండ్రి జైలు నుంచి విడుదలైనట్లు తెలిసింది.

ఇదేం విచారణ?

- బాధిత ఉపాధ్యాయుడి సంజాయిషీ లేకుండానే ప్రక్రియ పూర్తి
- సంబంధం లేకపోయినా హెడ్మాస్టర్ పెత్తనం

వరంగల్ ఎడ్యుకేషన్, ఆగస్టు 8: నిష్పక్షపాతంగా విచారణ చేయాల్సిన అధికారులు.. అసలు విచారణ ఎదుర్కొంటున్న ఉపాధ్యాయుడి సంజాయిషీ తీసుకోకుండానే విచారణ ముగించిన ఘటన ఇది. పైగా పాఠశాలలోనే విందు భోజనం ఆరగించడం.. అసలు ఈ విచారణతో ఎలాంటి సంబంధం లేకపోయినా హెడ్మాస్టర్ పెత్తనం చెలాయించడం తీవ్ర చర్చనీయాంశమైంది. సదరు హెడ్మాస్టర్ విచారణ అధికారులను తప్పుదోవ పట్టించినట్టు బాధిత ఉపాధ్యాయుడు డీఈవోకు లిఖిత పూర్వక ఫిర్యాదు చేసినట్టు సమాచారం. నెల రోజులు గడుస్తున్నా ఈ విషయంపై డీఈవో ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ఉపాధ్యాయుల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటనకు సంబంధించిన వివరాలివీ.. వరంగల్ నగర పరిధిలోని ఖిలావరంగల్ మండలంలోని ఓ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడిపై తోటి ఉపాధ్యాయులు ఫిర్యాదు చేశారు. దీంతో జూలై 11న ఉదయం 10.30 గంటలకు విచారణకు వచ్చిన అధికారులు సుమారు 2గంటల పాటు విచారణ జరిపారు.

పూర్తికాగానే ఈ విచారణతో ఎలాంటి సంబంధం లేని ఓ హెడ్మాస్టర్ ఆ అధికారులకు ఓ హోటల్ నుంచి బిర్యానీ తెప్పించి మరీ వారికి విందు భోజనం ఏర్పాటు చేయడం గమనార్హం. అయితే కొందరు ఉపాధ్యాయులు కుట్రపూరితంగా తనపై తప్పుడు ఫిర్యాదు చేశారని, దానిపై జరిగిన మొదటి విచారణ నిబంధనలకు విరుద్ధంగా జరిగిందని బాధిత ఉపాధ్యాయుడు డీఈవోకు ఫిర్యాదు చేశాడు. రీ ఎంక్వయిరీలోనూ అదే తంతు జరిగినట్టు ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. రెండోసారి జరిగిన ఎంక్వయిరీకి వచ్చిన అధికారులిద్దరు పూర్తిగా నిబంధనలకు విరుద్ధంగానే విచారణ జరిపారని, ఉపాధ్యాయులు, విద్యార్థుల నుంచి పారదర్శకంగా వివరాలు సేకరించలేదని, తప్పుడు సంజాయిషీ నమోదు చేశాడని సదరు ఉపాధ్యాయుడు ఆరోపిస్తున్నారు. ఇక ఈ ఎంక్వయిరీతో ఎలాంటి సంబంధం లేకుండానే ఆ రోజు స్కూల్లో సదరు హెడ్మాస్టర్ పెత్తనం చెలాయించాడని ఉపాధ్యాయుడు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విచారణకు రెండు రోజుల ముందే సదరు హెడ్మాస్టర్ విద్యార్థులతో వ్యవహరించిన తీరు బాగా లేదని కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలతో మరో పాఠశాలకు వెళ్లారని, అయినా విచారణ జరిగిన జూలై 11న విచారణ జరిగిన పాఠశాలలోనే సాయంత్రం వరకు ఉన్నారని ఉపాధ్యాయుడు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. అసలు తనను ఎంక్వయిరీకి పిలిపించి తన సంజాయిషీ తీసుకోలేదని ఉపాధ్యాయుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే సదరు ఉపాధ్యాయుడుకు జూలై 12న డీఈవోకు ఫిర్యాదు చేయగా.. నెల రోజులు కావస్తున్నా డీఈవో ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ఉపాధ్యాయుల్లో చర్చ జరుగుతోంది.



WANTED
★ ఆయాలు, వార్డు బాయ్స్, B.Sc నర్సింగ్, GNM సిస్టర్స్ హాస్పిటల్‌లో పని చేయుటకు కావలెను. 8 గంటల డ్యూటీ. సం.ప్ర॥ 7702686277, 8309675303
AJW-7611

స్థలం అమ్మబడును
★ కాజీపేట, వెంకటాద్రినగర్, స్ట్రీట్ నెం.9లో 116 చ॥గజాల స్థలం అమ్మబడును. (ఓల్డ్ కన్‌స్ట్రక్షన్ విత్ ప్లాట్) వెంటనే సంప్రదించండి. సెల్ : 9849386156
AJW-5728

WANTED
★ ప్రముఖ ఆఫీసులలో పని చేయుటకు రిసెప్షనిస్ట్‌లు, టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్ కావలెను. జీతం : 8000 – 10000/-. సం.ప్ర॥ 9440414616
AJW-199062

PLOT FOR SALE
★ హన్మకొండ జిల్లా హసన్‌పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామ శివారులో SPR School ఎదురుగా ప్లాట్ అమ్మబడును. సెల్ : 9989418457, 7993085181
AJW-27643

కావలెను / WANTED
★ 1) M.Sc., Micro, 2) B.Sc., Nursing, 3) Phom - (D), 4) B.Sc., M.L.T Contact : 9177631014
AJW-199066

PLOTS FOR SALE
★ ములుగురోడ్డుకు దగ్గరలో ఆరేపల్లి NSR ప్రతిమా హాస్పిటల్ పరిసర ప్రాంతాలలో & 30 KM లోపు గల ప్లాట్లు మరియు భూములు కొనబడును మరియు అమ్మబడును. సం.ప్ర॥ 9281141001
AJW-3930

కావలెను
★ ప్రముఖ లాడ్‌లో పనిచేయుటకు హౌస్ కీపింగ్ కావలెను. 10,000/- జీతం మరియు భోజనం + వసతి ఇవ్వబడును. సం.ప్ర॥ వరంగల్ మరియు హన్మకొండ. సెల్ : 9515534726
AJW-199068

NEW HOUSE & PLOT FOR SALE
★ కొత్త ఇండిపెండెంట్ 2 BHK ఇల్లు సిద్ధంగా ఉంది. మరియు లక్ష్మీ మెగా టౌన్ షిప్, దేశాయిపేట్ వరంగల్‌లో N/F ఓపెన్ ప్లాట్ అమ్మకానికి కలదు. సం.ప్ర॥ 9949529988
AJW-7612

కావలెను
★ హన్మకొండలో స్వచ్ఛంద సంస్థలో వంట చేయుటకు భార్య, భర్తలు కావలెను. భోజనం, వసతి + జీతం ఇవ్వబడును. సం.ప్ర॥ 9849038142
AJW-14259

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ : నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్.రావు. Cont : 9849145043, 9866584455.
AJW-199060

సెక్యూరిటీగార్డ్స్ & సూపర్‌వైజర్స్ కావలెను
★ హన్మకొండ, వరంగల్ లోకల్‌లో పనిచేయుటకు సెక్యూరిటీగార్డ్స్, సూపర్‌వైజర్స్ అర్జెంటుగా కావలెను. జీతం : 12000-15000. సం.ప్ర॥ 8688072125
AJW-199063

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవిటి

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ 9985400013 8978510273
వరంగల్ 9985406150 9985408173
జనగామ 9866431354
మహబూబాబాద్ 9985418040
తొర్రూర్ 9985418040
నర్సంపేట 9985418040
భూపాలపల్లి 9985401232
పరకాల 9985401232



29.9 అడుగులకు పాకాల నీటి మట్టం



ఖానాపురం, ఆగస్టు 8 : మండలంలోని అశోక్‌నగర్ శివారులోని పాకాల సరస్సు నీటి మట్టం గురువారం నాటికి 29.9 అడుగులకు చేరుకుంది. సరస్సు పూర్తి నీటి సామర్థ్యం 30.2 అడుగులు కాగా మత్తడికి చేరువలోకి చేరుకుంది. జలకళను సంతరించుకున్న పాకాల సరస్సును ఆయకట్టు రైతులు సందర్శించి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎస్సై రఘుపతి ఆధ్వర్యంలో పోలీస్‌లు పాకాలలో నిత్యం పర్యవేక్షిస్తూ పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపడుతున్నారు.

కోర్టు విధుల బహిష్కరణ



కోర్టులో విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

నర్సంపేట, ఆగస్టు 8 : జనగామ పోలీసు స్టేషన్‌లో ఒక కేసు విషయంలో మాట్లాడడానికి వెళ్లిన అమృతరావు, కవిత న్యాయవాద దంపతులపై పోలీసుల దాడిని నిరసిస్తూ రాష్ట్ర ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ పిలుపు మేరకు గురువారం నర్సంపేట కోర్టులో విధులను బహిష్కరించి రెడ్ రిబ్బన్లు ధరించి న్యాయవాదులు నిరసన వ్యక్తం చేసినట్లు నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుట్టపాక రవి తెలిపారు. నేడు (శుక్రవారం) కూడా విధులను బహిష్కరించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు అంబటి శ్రీనివాస్, సారంగపాణి, తొగరు నర్సింహారెడ్డి, గూళ్ళ ప్రభాకర్, మోటూరి రవి, కొండరి రాజు, బొట్ల పవన్, కంసాని అశోక్, బొడ్డుపెల్లి అజయ్, పొనుగోటి అజయ్, దాస్యం రంగనాథస్వామి, మాంకాలి ప్రభాకర్ ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

నియామకాలు పారదర్శకంగా చేపట్టాలి

నర్సంపేట టౌన్, ఆగస్టు 8 : నర్సంపేట మెడికల్ కళాశాలలో ఔట్‌సోర్సింగ్ నియామకాలను పారదర్శకంగా చేపట్టాలని ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ డిమాండ్ చేశారు. నర్సంపేటలో ఏబీఎస్ఎస్, పీడీఎస్‌యూ, ఎంఎస్ఎఫ్ సంఘాల సమావేశం గురువారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కలెక్టర్ నేతృత్వంలో కమిటీ వేసి మెరిట్ ఆధారంగా నియామకాలు చేపడితే ఎలాంటి అవినీతి, అక్రమాలు జరగవన్నారు. సమావేశంలో శ్రీకాంత్, సిద్దు పాల్గొన్నారు.

● పర్వతగిరి : కేజీబీవీ పాఠశాలలో బోధనేతర సిబ్బంది నియామకాల్లో పారదర్శకత పాటించాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ఈ మేరకు తహసీల్దార్ వెంకటస్వామికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెడ్‌కుక్, స్వీపర్ కం శానిటరీ వర్కర్, నైట్ వాచ్‌మెన్‌ల పోస్టులకు గతంలో చేపట్టిన నియామకాల్లో అనేక అవకతవకలు జరిగాయని ఆరోపణలు వచ్చాయని, ప్రస్తుత నియామకాలను ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా చేపట్టాలన్నారు. అర్హులైన అభ్యర్థులను ప్రతిభ ఆధారంగా ఎంపికచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి ఇన్‌చార్జి గారె జయరాజ్, జెరిపోతుల వంశీకృష్ణ, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

తండాలను జీపీలుగా చేసిన ఘనత బీఆర్ఎస్‌దే

రాయపర్తి, ఆగస్టు 8 : తండాలను, గూడాలను గ్రామపంచాయతీలుగా చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీకే దక్కుతుందని మాజీ ఎంపీపీ జీనుగు అనిమిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని తిర్మలాయపెల్లి గ్రామానికి ఆవాస తండాగా ఉన్న తెట్టేకుంట తండాను వేరు చేస్తూ గ్రామపంచాయతీగా ప్రకటించిన సందర్భంగా కేసీఆర్, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుల చిత్రపటాలను క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మాజీ మంత్రి దయాకర్‌రావు తండాను గ్రామపంచాయతీగా చేయాలని అసెంబ్లీలో బిల్లు పెట్టించి కృషి చేశాడని గుర్తు చేశారు. మా తండా, మా పరిపాలన అనే విధంగా గిరిజనులకు హక్కు కలిగించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, తండావాసులు పాల్గొన్నారు.

ఘనంగా తీజ్ వేడుకలు

నర్సంపేట టౌన్, ఆగస్టు 8: మండలంలోని కొండసముద్రం తండాలో గిరిజనులు గురువారం తీజ్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ జిల్లా నాయకుడు గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి గిరిజన దేవత లకు, గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్ర మంలో బీజేపీ మండల అధ్యక్షుడు గంగిడి మహేందర్‌రెడ్డి, అచ్చ దయాకర్, ఆముదాల రమేష్, బానోతు రాజేందర్, సప్తగిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సామూహిక అక్షరాభ్యాసం

వర్ధన్నపేట, ఆగస్టు 8 : పట్టణంలోని 3వ వార్డు అంగన్ వాడీ కేంద్రంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసాన్ని గురువారం నిర్వహించారు.ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అజ్మీరా లలిత చిన్నారులకు అక్షరాభ్యాసాన్నిగావించారు. కార్యక్ర మంలో కౌన్సిలర్ కొండేటి అనిత సత్యం, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

మెడికల్ షాపుల మాయాజాలం

డాక్టర్ చిట్టీలు లేకుండానే మందుల విక్రయాలు

కానరాని ఫార్మసిస్టులు

మామూళ్ల మత్తులో అధికారులు

రోగుల ప్రాణాలతో చెలగాటం

నర్సంపేట టౌన్, ఆగస్టు 8 : నర్సంపేట డివిజన్‌లో మెడికల్ షాపుల వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు జరుపుతూ ప్రజలను ఆర్థికంగా దోచుకోవడంతోపాటు వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. మెడికల్ షాపు నిర్వహించడానికి తప్పనిసరిగా ఫార్మసిస్టు ఉండాలి. మందుల వినియోగంపై రోగికి విడమర్చి చెప్పాలి. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ ఉంటేనే మందులు ఇవ్వాలి. రోగి శారీరక, మానసిక పరిస్థితిని పరిశీలించి అవసరమైన మందులు ఇవ్వాలనే నిబంధనలను పాటించాల్సిన ఔషధ వ్యాపారులు ఇష్టారాజ్యంగా విక్రయాలు జరుపుతున్నారు. లైసెన్స్‌లు లేకుండానే గల్లీకో కిరాణం షాపులా మందుల షాపులు వెలుస్తున్నాయి. డివిజన్‌లో 150కి పైగా మెడికల్ షాపులు ఉంటే, ఇందులో 40షాపులకు మాత్రమే లైసెన్స్‌లు ఉన్నాయంటనే అధికారులకు విధుల పట్ల ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుంది. డ్రగ్ అధికారుల పట్టింపులేని తనంతోనే మెడికల్ షాపుల నిర్వాహకులు నిబంధనలను పాటించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. కేవలం మెడికల్ అసోసియేషన్ కనుసన్నల్లో అధికారుల తనిఖీలు చేస్తున్నారన్న ఆరోపణలు సర్వత్రా వినవస్తున్నాయి.

ప్రిస్క్రిప్షన్ లేకుండానే అమ్మకాలు

డివిజన్‌లోని నర్సంపేట,నల్లబెల్లి, నెక్కొండ, దుగ్గొండి, ఖానాపురం, చెన్నారావుపేట మండలాల్లోని మెడికల్ షాపుల నిర్వాహకులు చాలా మంది డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండానే సొంత వైద్యంతో రోగులకు మందులను విక్రయిస్తున్నారు. దీంతో రోగులకు జబ్బు నయం కాకపోవడమే కాకుండా రోగం ముదిరి ప్రాణాల మీదకు రావడంతో పట్టణ ప్రాంతంలోని ఆస్పత్రులు, ప్రభుత్వ ఆస్పత్రులకు పరుగులు తీయాల్సిన పరిస్థితి నెలకొంది.

బినామీలతో షాపుల నిర్వహణ..

డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్ ప్రకారం ప్రతీ మెడికల్ షాపులో రిజిస్టర్డ్ ఫార్మసిస్టు ఉండాలి. డీ-ఫార్మసీ, బీ-ఫార్మసీ, ఎం-ఫార్మసీ లాంటి ఏదో ఒక ఫార్మసీ కోర్సు పూర్తి చేసిన వారు మాత్రమే మెడికల్ షాపు నిర్వహించాలి. కానీ ఇందుకు విరుద్ధంగా సర్టిఫికెట్



ఒకరి పేరన ఉంటే బినామీ వ్యక్తి మెడికల్ షాపులను నిర్వహిస్తున్నారు. ఫార్మసిస్టు ఉన్న షాపులు డివిజన్‌లో వేళ్ల మీద లెక్కించేవే ఉన్నాయంటే అతిశయోక్తి కాదు.

లైసెన్స్‌లు లేకుండానే షాపుల ఏర్పాటు

నర్సంపేట పట్టణంతో పాటు చుట్టూ పక్కల గ్రామాల్లో ఎలాంటి లైసెన్స్ లేకుండానే మెడికల్ షాపులు నిర్వహిస్తున్నారు. ఇందుకోసం ప్రభుత్వం నుంచి కాకుండా మెడికల్ షాపు అసోసియేషన్ అనుమతి ఉంటే చాలనే ధోరణి నర్సంపేట డివిజన్‌లో ఉందంటే అధికారుల పనితీరుకు అద్దం పడుతుంది.

ఇష్టారాజ్యంగా విక్రయాలు

ఇక ప్రైవేట్ ఆస్పత్రుల్లోని మెడికల్ షాపులపై అధికారుల నియంత్రణ లేకపోవడంతో వారు చెప్పిందే ధర అన్నట్లుగా తయారైంది. బిల్లులు లేకుండా విక్రయాలు జరుపుతూ రోగులను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

నామమాత్రపు తనిఖీలు

మెడికల్ షాపులపై నిత్యం తనిఖీలు చేపట్టాల్సి డ్రగ్స్ నియంత్రణ అధికారులు మామూళ్ల మత్తులో ఎప్పుడో ఒకసారి అన్నట్లుగా తనిఖీలు చేపడుతున్నారు. వ్యాపారులపై ఏమైనా ఫిర్యాదులు వచ్చినప్పుడు మాత్రమే తనిఖీలు చేపడుతున్నారు. అదీ ఒకటి, రెండు షాపులను తనిఖీ చేసి వదిలేస్తున్నారన్న ఆరోపణలు సర్వత్రా వినవస్తున్నాయి. అధికారులతో నియంత్రణ కరువవడంతో ఔషధ వ్యాపారులు కాలం చెల్లిన మందులు, మెడికల్ ఏజెన్సీలతో కుమ్మక్కై నాసిరకం మందులను రోగులకు అంటగడుతూ వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఇప్పటికైనా మెడికల్ షాపులు, మెడికల్ ఏజెన్సీలపై అధికారులు దృష్టి సారించి నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

పచ్చదనం, పరిశుభ్రత ప్రతీ ఒక్కరి బాధ్యత

నర్సంపేట, ఆగస్టు 8 : పచ్చదనం, పరిసరాల పరిశుభ్రత ప్రతీ ఒక్కరి బాధ్యతని డిప్యూటీ డీఎంహెచ్‌వో ప్రకాశ్ అన్నారు. పట్టణంలోని కుమ్మరికుంట ఎస్సీ కాలనీలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం ర్యాలీ నిర్వహించి కాలనీ వాసులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ అరుణ్‌చంద్ర, రాజేంద్రప్రసాద్, సూపర్‌వైజర్ రామలింగయ్య, హెల్త్ అసిస్టెంట్ సంజయ్, ఏఎన్ఎం సునీత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని గోపికృష్ణ అగ్రో ఇండస్ట్రీస్ ఆవరణలో సివిల్ సప్లయీస్ అధికారులు డీఎస్‌వో శివప్రసాద్, డీఎం సంధ్యారాణి, ఏఎస్‌వో ఫైజొద్దీన్, డీటీ సంధ్య మొక్కలు నాటారు. కార్యక్రమంలో రైస్ మిల్లర్లు గోనెల రవీందర్, యుగంధర్, గందం నరేందర్, మిట్టపల్లి జగ్గారావు తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని వల్లభ్‌నగర్‌లోని మినీ స్టేడియంలో జిల్లా యువజన క్రీడల అధికారిణి సత్యవాణి మొక్కలు నాటారు. కార్యక్రమంలో స్టేడియం కబడ్డీకోచ్ యాట రవికుమార్, రెజ్లింగ్ కోచ్ సిరపురం మహేశ్, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు సొనబోయిన సారంగపాణి, ప్రధాన కార్యదర్శి గుండేటి రవీందర్‌గౌడ్, జిల్లా ఖోఖో అసోసియేషన్ సహాయ కార్యదర్శి కోట రాంబాబు, శ్రీకాంత్, ఒరంగంటి మహేశ్, ఉరసుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

● ఖానాపురం: బుధరావుపేట ప్రభుత్వ మోడల్ పాఠశాలలో విద్యార్థులతో కలిసి పోలీసులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో దుగ్గొండి సీఐ రాజగోపాల్, ఎంపీడీవో భారతి, ఎంపీవో సునీల్ కుమార్,



నర్సంపేటలో మొక్క నాటిన సివిల్ సప్లయీస్ అధికారులు, మిల్లర్లు

ప్రిన్సిపాల్ పెరమాండ్ల సదాకర్, జీపీ కార్యదర్శి రజిత, మోడెం ఎల్లగౌడ్ తదితరులు పాల్గొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఖానాపురం శివారులోని టేకులతండా, మంగళవారిపేట సబ్‌సెంటర్ పరిధిలోని కోమటిపల్లి తండాల్లో వైద్యాధికారి డాక్టర్ జ్యోతి వైద్య శిబిరాలు నిర్వహించి ఇంటింటి ఫీవర్ సర్వే చేపట్టారు. కార్యక్రమంలో డాక్టర్ రుచిత, రాజయ్య, దామోదర్ రెడ్డి, పరోషిత, సునీత, వినోద, విజయ పాల్గొన్నారు.

● పర్వతగిరి: మండలంలోని జమాల్‌పురం, సోమారం గ్రామాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను ఎంపీడీవో శంకర్‌నాయక్ పర్యవేక్షించారు. సాయిబాబా ఆలయంలో మొక్కలు నాటి గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. గుంటూరుపల్లిలోని పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో శ్రీనివాసులు, ఏపీవో సుశీల్ కుమార్, హెచ్ఎంలు శ్రీనివాస్, సాంబయ్య, ఈసీ రాజు, ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ రమ, సీసీ రవీందర్ రాజు, కార్యదర్శులు శ్వేత, మమత పాల్గొన్నారు.

●వర్ధన్నపేట : స్వచ్ఛదనం-పచ్చదనంలో ప్రజలు భాగస్వాములు కావాలని వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్ ఇజోనా అన్నారు. వర్ధన్నపేట మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 3, 9వ వార్డులలో మునిసిపల్ సిబ్బందితో మురుగునీటి గుంతల్లో బ్లీచింగ్ పౌడర్‌తో పాటు ఆయిల్ బాల్స్, దోమల నివారణ మందును పిచికారిచేయించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు కొండేటి అనిత, మంచాల రామకృష్ణ, మేనేజర్ కిరణ్, వార్డు అధికారులు కాసర్ల ఐలయ్య, నాగ మణి, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు. పట్టణంలోని పుష్కోస్ పాఠశాల ఆవరణలో ఆ పాఠశాల విద్యార్థులతో కలిసి స్థానిక ఎస్సైలు ప్రవీణ్‌కుమార్, రాజు మొక్కలను నాటారు.

● దుగ్గొండి: మండలంలోని నాచినపల్లిలో రోడ్డుకు ఇరువైపులా ఎంపీ డీవో లెక్కల అరుంధతి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో టీపీ సమ్మయ్య, కార్యదర్శి ఆనంద్, ఎఫ్ ఏ జయలు పాల్గొన్నారు.

● చెన్నారావుపేట : మండలంలోని కోనాపురంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో డాక్టర్ సరోజ, స్టాఫ్ నర్సులు రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ బాలాజీ, ఎంపీడీవో శ్రీవాణి, ఎంపీవో శ్రీదర్‌రాజు, పంచాయతీ కార్యదర్శి రాజు, స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని తహసీల్దార్ ఫణికుమార్ చేపట్టారు. కార్య క్రమంలో ఎంపీడీవో శ్రీవాణి, ఎస్సై గూడ అరుణ్‌కుమార్, ఎంపీవో శ్రీధర్‌రాజు, ఏపీవో అరుణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న తిరుపతిరెడ్డి

నల్లబెల్లి, ఆగస్టు 8 : నల్లబెల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రైతు రుణమాఫీలో తీవ్ర అన్యాయం జరిగిందని, చైర్మన్, సీఈవో, సిబ్బందిలపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో తిరుపతిరెడ్డి మాట్లాడారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో 2016వ సంవత్సరం నుంచి నేటి వరకు రైతులకు పంట రుణాలలో తీవ్ర జాప్యం జరిగిందన్నారు. రైతుల ఆధార్ కార్డుల నెంబర్లతో తప్పిందం జరిగిందని చైర్మన్, సీఈవోలు చెప్పడం రైతులను మరింత మోసం చేయడమేనని తెలిపారు. ఆధార్ కార్డు తప్పిందం ఉంటే ఒకటి రెండు ఉండవచ్చు కానీ, రోజురోజుకు బాధితుల సంఖ్య పెరుగుతోందన్నారు. సీఈవో, చైర్మన్ సిబ్బందిలపై సంబంధిత ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాలోతు రమేష్, నైనాల అశోక్, చార్ల శివారెడ్డి, మాలోతు చరణ్‌సింగ్, బూక్యా బొసింగ్ , మోహన్, ఫూల్‌సింగ్, బత్తిని మల్లయ్య, కద్దూరి కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ఆక్రమణపై చర్యలు తీసుకోవాలి



రోడ్డును దున్నిన దృశ్యం

చెన్నారావుపేట, ఆగస్టు 8 : మండలంలోని చెరువుకొమ్ము తండాలో మట్టి రోడ్డు దున్ని సాగుచేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని తండావాసులు కోరుతున్నారు. తండాకు చెందిన భూక్య వస్రం అనే వ్యక్తి తన చెలుక పక్కనే రోడ్డు ఉండడంతో రోడ్డు స్థలాన్ని కూడా దున్ని ఆక్రమణ చేస్తున్నాడు. గతంలో అధికారులకు చెప్పడంతో రోడ్డును దున్నటం ఆపాడు. ప్రస్తుతం మళ్లీ రోడ్డును దున్నుతూ ఆక్రమణ చేస్తున్న వ్యక్తిపై తహసీల్దార్, ఎంపీడీవో చర్యలు తీసుకోవాలని తండావాసులు కోరుతున్నారు.

విద్యుత్ అధికారుల సూచనలు పాటించాలి

వర్ధన్నపేట రూరల్, ఆగస్టు 8 : రైతులు విద్యుత్ అధికారులు సూచనలు పాటించి సహకరించాలని వరంగల్ విద్యుత్ శాఖ ఎస్ఈ మధుసూదన్ అన్నారు. గురువారం మండలంలోని ఇల్లంద గ్రామంలో పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ శివారులోని ఎస్సారెస్పీ కెనాల్ సమీపంలో ఉన్న రైతుల వ్యవసాయ క్షేత్రాల్లోకి వెళ్లి వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీఈటీ ఆనందం, డీఈ భిక్షపతి, ఏఈ తరుణ్, స్థానిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులను పర్మనెంట్ చేయాలి



నర్సంపేటలో మాట్లాడుతున్న యాకయ్య, బాబన్న

నర్సంపేట, ఆగస్టు 8 : రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలు, మునిసిపాలిటీల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను పర్మనెంట్ చేయాలని ఎమ్మార్పీఎస్‌టీఎస్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు, మహబూబాబాద్ ఇన్‌చార్జ్ ఈదునూరి యాకయ్య, ఎమ్మార్పీఎస్‌టీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆరెపల్లి బాబన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలో గురువారం జిల్లా అధ్యక్షుడు మైసి శోభన్‌బాబు అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలు, పట్టణాల్లోని వీధులు, రోడ్ల పారిశుధ్య నిర్మూలనకు పాటుపడుతూ ప్రజారోగ్యంలో కీలక పాత్ర పోషిస్తున్న పారిశుధ్య కార్మికులను పర్మనెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు హామీలు ఇస్తున్నారే తప్ప వారి సమస్యలను పటించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు స్పందించి పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేసి, వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాదాసి సారయ్య, గడ్డం సమ్మయ్య చిలపాక యశోద. ఉమ, మరియ, లక్ష్మి, అనిత, ఉపేంద్ర, బొచ్చు భాస్కర్, అలవాల రాజు. దేవేందర్, భరత్, యుగంధర్, మహేందర్, రమేశ్, నరేందర్ పాల్గొన్నారు.

● నర్సంపేట టౌన్ : సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) మండల అధ్యక్షుడు కుమ్మరి రాజు ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం మండల ప్రధాన కార్యదర్శి కోరె కుమారస్వామి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో బోల్ల పరశురాములు, వేల్పుల రవి, పద్మ, రవి, సదానందం, రాంబాబు పాల్గొన్నారు.

● ఖానాపురం: గ్రామ పంచాయతీ కార్మికులను పర్మనెంట్ చేయాలని సీఐటీయూ మండల అధ్యక్షుడు ఎస్కే ఉస్మాన్‌పాషా అన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు జీపీ కార్మికులు గురువారం నిరహార దీక్ష చేపట్టారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల ఉపాధ్యక్షుడు బోడ వీరన్న, కార్యదర్శి భిక్షపతి, అందె విజయ్, వెంకటమ్మ, శైలజ, సోమక్క, రషీద్, మోహన్, మాణిక్యం, కవిత, పార్వతి, అనిత పాల్గొన్నారు.

● పర్వతగిరి : సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండల పరిషత్ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ కార్మికులు ఒకరోజు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. తమ డిమాండ్లను వ్యక్తపరుస్తూ నినాదాలుచేశారు. అనంతరం ఎంపీడీవో శంకర్ నాయక్‌కు తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నకరకంటి రాంచందర్, ఉపాధ్యక్షుడు వడ్డె కుమార్, ప్రధాన కార్యదర్శి చీదురు రజినిబాబు, కార్యదర్శి ఒగ్గుమల్ల రాజసాగర్, గజ్జల మౌనిక, ప్రభాకర్, మహేందర్, యాకమ్మ, లక్ష్మి, అమృత పాల్గొన్నారు.

● నెక్కొండ : తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న మల్టీ పర్పస్ వర్కర్స్ విధానంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ విధానాన్ని రద్దు పర్చాలని జీపీ కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య, మండల అధ్యక్షుడు భూక్య నరేష్ డిమాండ్ చేశారు. సఫాయి బంద్ పేరుతో గురువారం సమ్మె కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో దయాకర్‌కు వినతి పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో నాయకులు ఈదునూరి సాయిలు, వీరస్వామి, మదార్, వెంకటేశ్వర్లు, రాధాకృష్ణ, శ్రీనివాస్, సతీష్, ఉపేంద్ర, కృష్ణ, యాకయ్య, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్‌లో అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

మట్టెవాడ, ఆగస్టు 8: తెలంగాణ ఓపెన్ స్కూల్ నేతృత్వంలో నిర్వహిస్తున్న వరంగల్ క్రిస్టియన్ కాలనీలోని యూనిక్ స్కూల్ అధ్యయన కేంద్రంలో ఓపెన్ టెన్త్, ఇంటర్మీడియేట్ తెలుగు, ఉర్దూ మీడియంలో అడ్మిషన్లకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు స్కూల్ ఏ1 కోఆర్డినేటర్ సమీ ఉల్లా బేగ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబరు 10 వరకు దరఖాస్తులు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. పది, ఇంటర్ చదువులను మధ్యలో ఆపేసిన వారు వన్ సిట్టింగ్‌లో కోర్సులు పూర్తి చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. సెలవు రోజుల్లో తరగతులు నిర్వహిస్తామని, ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు ఉన్నత చదువులు చదుకోవచ్చునని పేర్కొన్నారు. జీవో 170 మేరకు ప్రభుత్వ ఉద్యోగాల్లోనూ అవకాశం ఉందని స్పష్టం చేశారు. వివరాలకు సెల్ నెం 7396135390లో సంప్రదించాలని కోరారు.

అధ్వానంగా పోచమ్మగుడి దారి



రోడ్డుపై ఏర్పడ్డ బుంగ

ఖానాపురం, ఆగస్టు 8 : మండల కేంద్రంలోని పోచమ్మ గుడికివెళ్లే దారి అధ్వానంగా మారడంతో బాటసారులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. దారి పొడువునా బురదమయంగా ఉండడం, పెద్ద గుంతలు (బుంగలు) పడటంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. ఆదివారం పోచమ్మ బోనాలు నిర్వహిం చేందుకు గ్రామపెద్దలు నిరయించారని, ఈలోగా రోడ్డుకు మరమ్మతులు చేపట్టి బాగుచేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

బురద రోడ్డుపై మహిళల నాట్లు



రోడ్డుపై నాటు వేస్తున్న బీసీ కాలనీ మహిళలు

నల్లబెల్లి , ఆగస్టు 8 : మండలంలోని రుద్రగూడెంలోని బసీ కాలనీ బురద రోడ్డుపై మహిళలు గురువారం నాటు వేశారు. మహిళలు మాట్లాడుతూ వర్షం కురిస్తే రోడ్డంతా బురదతో అధ్వానంగా తయారైందన్నారు. బురదలో నడవాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతు పనులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ కాలనీ మహిళలు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు నిరంతరం సాగాలి

దుగ్గొండి, ఆగస్టు 8 : గ్రామాల్లో పారిశుధ్యం పనులు నిరంతరం కొనసాగించాలని, పరిశుభ్రతపై నిర్లక్ష్యం చేయరాదని డీఎల్‌పీవో రాజీవ్‌కుమార్ సిబ్బందికి సూచించారు. మండలంలోని తిమ్మంపేటను గురువారం సందర్శించి పారిశుధ్యం పనులు పరిశీన చేసి మాట్లాడారు. అన్ని వాడలలో చెత్తచెదారం లేకుండా చూడాలని, వర్షాకాలం కావడంతో వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. తాగునీటిపై దృష్టి సాధించి క్లోరినేషన్ చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్యదర్శి నూనె వేణు ప్రసాద్, కారోబార్ అశోక్ రెడ్డి, సిబ్బంది ఎండీ బాబుమియా, కోమల, ఎండీ.ఎగ్బాల్ తదితరులు ఉన్నారు.


వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

పర్వతగిరి, ఆగస్టు 8 : సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని డీసీవో, మండల స్పెషల్ ఆఫీసర్ బి.సంజీవ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్యులు, సిబ్బందితో మాట్లాడారు. ప్రస్తుతం దోమలతో డెంగ్యూ, చికెన్‌గున్యా, మలేరియా లాంటి వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నాయని, వైద్యసిబ్బంది క్షేత్రస్థాయిలో ప్రజలకు వాటి నివారణపై అవగాహన కల్పించాలన్నారు. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు వారి పరిధిలో మెరుగైన సేవలందిస్తే పీహెచ్‌సీకి రోగుల తాకిడి తగ్గుతుందన్నారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, విధులపట్ల అలసత్వం ప్రదర్శించ కూడన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్‌నాయక్, ఎంపీవో శ్రీనివాసులు, వైద్యురాలు డాక్టర్ రుూన్సీ, కార్యదర్శులు రఘు, మాధవుడు పాల్గొన్నారు.


ట్రాక్టర్ డ్రైవర్‌కు జరిమానా

చెన్నారావుపేట, ఆగస్టు 8 : మండలంలోని తిమ్మారాయిన్‌పహాడ్ గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్‌కు జరిమానా విధించినట్లు ఎంపీడీవో శ్రీవాణి, ఎంపీవో శ్రీధర్‌రాజు గురువారం తెలిపారు అధికారులు విధుల్లో భాగంగా గ్రామాల సందర్శనకు వెళ్తున్న క్రమంలో దరావత్ నరేష్ అనే ట్రాక్టర్ డ్రైవర్ తన ట్రాక్టర్‌ను కేజీవీల్స్‌తో రోడ్డుపై నడుపుతూ వెళ్తుండడాన్ని గమనించారన్నారు. వెంటనే అధికారులు అతనికి తెలంగాణ పీఆర్ఏ యాక్టు ప్రకారం రూ.1000 జరిమానాను విధించినట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో కార్యదర్శ మమత పాల్గొన్నారు.

జిల్లా అగ్నిమాపక అధికారి బాధ్యతల స్వీకరణ



మట్టెవాడ, ఆగస్టు 8: వరంగల్ జిల్లా అగ్నిమాపక అధికారిగా సింగిరెడ్డి శ్రీధర్‌రెడ్డి గురువారం మట్టెవాడలోని అగ్నిమాపక కేంద్ర కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. 1993లో సింగిరెడ్డి శ్రీధర్‌రెడ్డి అగ్నిమాపక శాఖలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్‌గా మెట్‌పల్లి, సిరిసిల్ల, జగిత్యాల, మంచిర్యాలలో పని చేశారు. 2010 ఏడీఎఫ్ఓగా పదోన్నతి పొంది ఖమ్మంలో పని చేశారు. 2012లో జిల్లా అగ్నిమాపక అధికారిగా పదోన్నతి పొంది మహబూబ్‌నగర్, మెదక్, రంగారెడ్డి జిల్లాల్లో పనిచేశారు. బాధ్యతలు స్వీకరించిన శ్రీధర్‌రెడ్డిని అగ్నిమాపక శాఖ విభాగంలోని ఉద్యోగులు బొకేలు అందించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో వరంగల్ అగ్నిమాపక శాఖ కార్యాలయ పర్యవేక్షకులు అనిల్ కుమార్, సిబ్బంది ఉస్మాన్ అలీ, స్టేషన్ ఫైర్ ఆఫీసర్, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.



WANTED

★ ఆయాలు, వార్డు బాయ్స్, B.Sc నర్సింగ్, GNM సిస్టర్స్ హాస్పిటల్‌లో పని చేయుటకు కావలెను. 8 గంటల డ్యూటీ. సం.ప్ర॥ 7702686277, 8309675303

AJW-7611

స్థలం అమ్మబడును

★ కాజీపేట, వెంకటాద్రినగర్, స్ట్రీట్ నెం.9లో 116 చ॥గజాల స్థలం అమ్మబడును. (ఓల్డ్ కన్‌స్ట్రక్షన్ విత్ స్లాబ్) వెంటనే సంప్రదించండి. సెల్ : 9849386156

AJW-5728

WANTED

★ ప్రముఖ ఆఫీసులలో పని చేయుటకు రిసెప్షనిస్ట్‌లు, టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్ కావలెను. జీతం : 8000 - 10000/-. సం.ప్ర॥ 9440414616

AJW-199062

PLOT FOR SALE

★ హన్మకొండ జిల్లా హసన్‌పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామ శివారులో SPR School ఎదురుగా ప్లాట్ అమ్మబడును. సెల్ : 9989418457, 7993085181

AJW-27643

కావలెను / WANTED

★ 1) M.Sc., Micro, 2) B.Sc., Nursing, 3) Phom - (D), 4) B.Sc., M.L.T Contact : 9177631014

AJW-199066

PLOTS FOR SALE

★ ములుగురోడ్డుకు దగ్గరలో ఆరేపల్లి NSR ప్రతిమా హాస్పిటల్ పరిసర ప్రాంతాలలో & 30 KM లోపు గల ప్లాట్లు మరియు భూములు కొనబడును మరియు అమ్మబడును. సం.ప్ర॥ 9281141001

AJW-3930

కావలెను

★ ప్రముఖ లాడ్జ్‌లో పనిచేయుటకు హౌస్ కీపింగ్ కావలెను. 10,000/- జీతం మరియు భోజనం + వసతి ఇవ్వబడును. సం.ప్ర॥ వరంగల్ మరియు హన్మకొండ. సెల్ : 9515534726

AJW-199068

NEW HOUSE & PLOT FOR SALE

★ కొత్త ఇండిపెండెంట్ 2 BHK ఇల్లు సిద్ధంగా ఉంది. మరియు లక్ష్మీ మెగా టౌన్ షిప్, దేశాయిపేట్ వరంగల్‌లో N/F ఓపెన్ ప్లాట్ అమ్మకానికి కలదు. సం.ప్ర॥ 9949529988

AJW-7612

కావలెను

★ హన్మకొండలో స్వచ్ఛంద సంస్థలో వంట చేయుటకు భార్య, భర్తలు కావలెను. భోజనం, వసతి + జీతం ఇవ్వబడును. సం.ప్ర॥ 9849038142

AJW-14259

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ : నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్.రావు. Cont : 9849145043, 9866584455.

AJW-199060

సెక్యూరిటీగార్డ్స్ & సూపర్‌వైజర్స్ కావలెను

★ హన్మకొండ, వరంగల్ లోకల్‌లో పనిచేయుటకు సెక్యూరిటీగార్డ్స్, సూపర్‌వైజర్స్ అర్జెంటుగా కావలెను. జీతం : 12000-15000. సం.ప్ర॥ 8688072125

AJW-199063

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడీవీటీ

ప్రకటనల కొరకు సంప్రదించండి

హన్మకొండ
9985400013
8978510273

వరంగల్
9985406150
9985408173

జనగామ
9866431354

మహబూబాబాద్
9985418040

తొర్రూర్
9985418040

నర్సంపేట
9985418040

భూపాలపల్లి
9985401232

పరకాల
9985401232